
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 14, ఆగష్టు 2024 16 పేజీలు



## మోడల్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

విద్య, వైద్య ఆరోగ్య సంక్షేమంలో భాగంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన మోడల్ ఆసుపత్రులలో ఈ నెల 15 నుండి ప్రసవాలతో పాటు చిన్న పిల్లల వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం

16లో...

వివరాలు 2లో..



## ప్రామాణికం కాదంటూనే...
# రుణమాఫికి బ్రేక్

- రేషన్‌కార్డులు లేని రైతులు రుణమాఫి కోసం ఎదురుచూపులు
- స్పష్టత లేని అధికారుల సమాధానాలు
- బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలచుట్టు రైతుల ప్రదక్షణాలు
- రేపు 2లక్షల లోపు రుణాలకు నిధులు విడుదల....?
- రేషన్‌కార్డులు లేనివారు రైతులు కారా..?
- రుణమాఫి కోసం బాధితుల రణం

*హుజుర్‌నగర్(గరిడేపల్లి) ప్రభాతవార్త*

ప్రభు త్వం ప్రామాణికం కాదంటూనే....రేషన్‌కార్డు లేని వారికి రుణమాపి ఇవ్వకుండ బ్రేక్ వేసింది...అర్హత ఉండి కొన్ని కారణాలతో రేషన్‌కార్డు అందని రైతులు రుణమాఫి అవుతుందా...? కాదా...? అన్న మీమాంసలో కొట్టు మిట్టాడు తున్నారు. రేషన్‌కార్డు లేని రైతులను పక్కకు పెట్టటంతో కార్డులేని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రైతులు ఆందోళన చెందుతున్నారు.10 ఎకరాలకు పైగా ఉన్న వారికి కూడా రేషన్ కార్డు ఉండటంతో సులభంగా రుణమాఫి జరిగింది. ఎకరం భూమి కూడా లేని అనేక మంది రైతులకు రేషన్‌కార్డు లేదు. ఇపుడు వీరంతా రుణమాపి కాకపోతే మా పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అర్హత ఉండి రేషన్‌కార్డులు లేని రైతులు జిల్లా వ్యాప్తంగా 10 శాతానికి పైగానే ఉంటారనేది అధికారులు అంచనా.ఇప్పటివరకు లక్షన్నర లోపు రుణం ఉన్నరైతులందరికి రుణమాఫి చేశారు. ఇందులో ట్విస్టు ఏమిటంటే రేషన్‌కార్డు రుణమాఫికి ప్రామాణికం కాదని పాలకులు చెబుతు న్నప్పటికి ఇప్పటివరకు రుణ మాఫి జరిగిన తీరు చూస్తే రేషన్ కార్డు ఉన్న వారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫి చేశారు. దీంతో సమాజంలో ఉన్నొళ్లకే అండ దండిగా ఉంటుందని, పేద, మధ్య తరగతి వర్గాలకు మాత్రం



## ఫసల్ బీమాపై
# పరేషాన్

- విధి విధానాలు విడుదల చేయని ప్రభుత్వం
- జోరుగా సాగుతున్న వ్యవసాయ పనులు
- ప్రభుత్వ స్పష్టతకై ఎదురుచూస్తున్న అధికారులు
- ఫసల్ బీమాను అమలు చేయాలంటున్న రైతులు

16లో...

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం అభివృద్ధికి, సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రైతులను రాజు చేయడమే లక్ష్యమంటూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని వాగ్దానాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో, కేంద్రంలో పలు రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. దేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడంతో ప్రభుత్వాలు కూడా వ్యవసాయ రంగ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయి. తీవ్ర వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. పంటలు చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురిసి పంటలు దెబ్బతింటే నష్టపరిహారము అందజేస్తున్నారు. రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటు న్నామని చెబుతున్న ప్రభుత్వము ఫసల్ బీమా పథకం అమలులో జాప్యం జరుగుతుంది. దీంతో రైతులు కొంతకాలంగా పథక అమలుకై ఎదురుచూస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో పంటలు దెబ్బతింటే అన్నదాతలకు అండగా ఉంటూ ఆదుకునేందుకు ఫసల్ బీమా యోజన అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవైపు వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడంతో వరి నాట్లు వేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఫసల్ బీమా యోజన పథక అమలుపై

## అన్నదాతల కొంపలు ముంచిన కేవైసీ
# నమోదులు



8లో..

- తలలు పట్టుకుంటున్న అన్నదాతలు
- గ్రీవెన్స్‌లో 952 మంది దరఖాస్తు

ఈ నెల 15లోపు రుణమాఫీ ప్రక్రియకు ముగింపు పలికేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటున్న తరుణంలో కేవైసీ వివరాలను నమోదు చేయడంలో దొర్లిన తప్పులకు తోడు సాంకేతిక సమస్య లను తొలగించడంలో జరుగుతున్న జాప్యంపై గ్రామీణ ప్రాంతాల్లోని కొంతమంది రైతులు ఉసూరుమంటున్నారు.

*భువనగిరి, ప్రభాతవార్త :*

అధికారులు చేసిన తప్పిదాలకు తోడు సాంకేతిక సమస్యలు తోడు అవ్వడంతో రుణమాఫీలో అనేకమంది రైతులకు ప్రయోజనం చేకూరకుండా పోయింది. ప్రభుత్వానికి రుణమాఫీజాబితాలను పంపించే సందర్భంలో ట్యాంకర్లు, ఆధార్‌కార్డు వివరాలతో కేవైసీ ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియను పూర్తిచేసే డాటా ఆపరేటర్‌లు చేసిన తప్పిదాల ఫలితంగా అనేకమంది లబ్ధిదారులకు రుణమాఫీ నిధులు అందకుండా పోయాయి. తొలి విడత, మలి విడతలో రుణమాఫీ జాబితాలో చోటు దక్కని లబ్ధిదారులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే అనేక విచిత్రమైన సంఘటనలు వెలుగులోకి రావడంతో బాధిత కుటుంబాలు నెత్తి, నోరు బాధుకుంటున్నారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో సోమవారం సాయంత్రం నాటికి 952 మంది రైతులు తనకు వివిధ సాంకేతిక

## రూ.1,41,25000/- విలువ గల
# గంజాయి దగ్ధం

- మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చుటయే లక్ష్యంగా జిల్లా పోలీసుల కృషి
- గంజాయి అక్రమ రవాణా విక్రయించిన కఠిన చర్యలు
- డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం సీజ్ చేసిన 1 కోటి 41 లక్షల 25 వేల విలువ గల కేజీల గంజాయి దగ్ధం
- జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

16లో...

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా



# ప్రామాణికం కాదంటూనే రుణమాఫికి బ్రేక్

**మొదటి పేజీ తరువాయి :**

గండి పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రుణమాఫీలో కూడా అదేతంతు జరిగిందని కుటుంబానికి 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం దాని ప్రకారంగా సమగ్ర వివరాలు సేకరించి అమలు చేస్తే బాగుండేదని, రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేయటంతో అర్హులైన రైతులు ప్రభుత్వ నిర్ణయంకోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది..ఎంతో మంది అనర్హులైన వారికి కేవలం రేషన్‌కార్డు ఉన్న కారణంగా రుణమాఫీ జరిగిందని బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ పొందే అర్హత ఉండి పేద రైతులైన తమకు మాత్రం రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ చేయకపోవడం ఏమిటని అధికారులను బాధిత రైతులు నిలదీస్తున్నారు. దీనిపై వివరాలకోసం రెవిన్యూ, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు, బ్యాంకులకు వెళితే సరైన సమాధానం రావటంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆగస్టు 15 అనంతరం రెండు లక్షలలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసిన అనంతరం రేషన్‌కార్డులు లేని రైతులను గుర్తించి వారికి కూడా రుణమాఫీ చేస్తామని పాలకులు చెబుతున్నప్పటికి ఇప్పటివరకు ఏ ఒక్క మండలంలో కూడా రేషన్‌కార్డులు లేని రైతుల వివరాలు సేకరించిన దాఖలాలు లేవు. అసలు మండలాలు, గ్రామాల పరిధిలో అర్హత కలిగి ఉండి రేషన్‌కార్డులు లేని రైతుల వివరాలు లేవు. దీంతో కార్యాలయాలకు వచ్చిన రైతులకు సంబంధిత అధికారులు ఏదో ఒక విషయం చెప్పి పంపిస్తున్నారే తప్ప సరైన సమాధానం చెప్పటం లేదని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. రేషన్‌కార్డు లేకుంటే మేము రైతులం కాదా అంటు ప్రశ్నిస్తున్నారు. ప్రతి రైతుకు సంబంధించిన ఉన్న భూములకు పాస్‌బుక్ ఆధార్‌కు లింకు అయ్యి ఉంది. ఇటీవల కుటుంబ సర్వే ప్రకారం కూడా జాబితా ప్రభుత్వం వద్ద ఉంది. అయినా రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ చేయకపోవడం అన్యాయమని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది రైతులకు అనేక కారణాలతో రేషన్‌కార్డు రాకపోవడంతో అర్హత ఉండి కూడా బలి కావల్సి వస్తుందేనా అన్న అభిప్రాయాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉండి రేషన్ కార్డులేని కారణంగా నేడు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సి వస్తుందని బాధిత రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు కెసిఆర్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో అనేక కుటుంబాలకు చెందిన అన్నదమ్ములు ఏరుబడి వేరే ఉంటున్నప్పటికి రేషన్‌కార్డు ప్రకారం ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించడంతో తమకు నష్టం కలుగుతుందని కొంతమంది రైతులు తెలిపారు. ఇది కాకుండ భర్త చనిపోయిన, భర్తతో విడాకులు పొంది ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న ఒంటరి మహిళలు, ఇలా అనేక రకాలుగా రేషన్‌కార్డులు లేకుండా కేవలం 3ఎకరాలలోపు ఉన్న రైతులు వేలాది మంది ఉన్నారని, వారందరిని నేడు పక్కన పెట్టి రుణమాఫీ చేయకపోవడం సరైందికాదని వివిధ రాజకీయపక్షాలకు చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారమంతా మండలస్థాయిలో ఉన్న వ్యవసాయ అధికారులకు, ఏఈవోలకు తెలిసినప్పటికి ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డు పరంగా కాకుండ కుటుంబ పరంగా జాబితా తయారుచేసి రెండులక్షలు వరకు రుణమాఫీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు గతంలో ఉన్న భూములను అమ్ముకుని ప్రస్తుతం దారిద్యరేఖకు దిగువకు మారిన అనేకమంది రైతులు ఉన్నారని వారందరిని కేవలం పాస్‌బుక్ ఆధారంగా గుర్తించి రుణమాఫీ చేసి ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రుణమాఫీ మంజూరు చేసే విషయంలో కిందిస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం అందించాలని, బాధిత రైతులను రుణమాఫీ అందించి ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**రేషన్‌కార్డు లేకున్నా రుణమాఫీ చేయాలి :**

**బాధిత రైతు గుగులోతు రాంబాబు నాయక్**



రేషన్‌కార్డు లేని కారణంగా ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని గరిడేపల్లి మండలం లుంబాతండాకు చెందిన గుగులోతు రాంబాబు నాయక్ తెలిపారు. మండలంలోని కల్మల్‌చెర్వు రెవిన్యూ శివారులో తనకి రెండు ఎకరాల 30 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు.





కల్మల్‌చెర్వు కెనరా బ్యాంక్‌లో 90వేల రూపాయల వ్యవసాయ రుణం ఉందని తెలిపారు. రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ కాలేదని, అధికారులను అడిగితే చివరకు విచారణ జరిపి ఇస్తామని, ఇప్పటివరకు ఈవిషయంలో ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పున్నారని తెలిపారు. ఇన్ని కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం రేషన్‌కార్డులు లేని రైతులకు కూడా రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు.

## ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

*డిండి, ఆగస్టు 13, ప్రభాతవార్త*

డిండి ప్రభుత్వ ఐటిఐలో మూడవ విడత సీట్ల భర్తీకొరకు ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం డిండిలోని ఐటిఐలో కోప, డ్రాట్స్‌మెన్, సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ(ఇంగ్లీష్) మరియు వెల్డర్ ట్రేడ్లయందు మూడవ విడత సీట్ల భర్తీకొరకు పదవ తరగతి, మరియు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, 14సంవత్సరాల వయసు పైబడిన వారు అడ్మిషన్ కొరకు ఆగస్టు 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దరఖాస్తులను హెచ్‌టిటిపి://ఐటిఐ.తెలంగాణ.జిఒవి.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నెంబర్, ఎస్ఎస్‌సి మెమో, 4-10వ తరగతి వరకు బోనోఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈమెయిల్ ఐడి మరియు ఫోటోతో ఇంటర్నెట్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత లభ్యం

*కట్టంగూర్,ఆగస్టు 13,ప్రభాతవార్త*



విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని పిఆర్‌టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి సట్టు గోపీ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం మం దలం లోని చెర్వు అన్నా రంలో స్వాతంత్య్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని విద్యా ర్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యా యురాలు కందాళ రమ, పిఈటి చింతకాయల పుల్లయ్య, ఉపాధ్యాయులు పాదూరి రాంమోహన్‌రెడ్డి, తడకమల్ల శ్రీనివాస్, సిహెచ్ లింగయ్య, వాలుగొండ నరహరి, కోటిలింగయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదు

### ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా

*కట్టంగూర్,ఆగస్టు 13,ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ ను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కట్టంగూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2024 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని సూచించారు. ఇది సరైనది కాదు ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు గత 24 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలు ఓర్చి పని చేస్తున్నారని, వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మహిళలు వీరి ఉపాధిని పరిగణలోకి తీసుకోకుండా మొత్తం పథకం నిర్వహణ హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ నిర్ణయం వలన మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డులో పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయల వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కంకణాల శోభారాణి, మాచర్ల యాదమ్మ, కొప్పు మంగమ్మ,చిత్రం కలమ్మ, ఎన్.పార్వతమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, సునీత, పార్వతమ్మ, సరిత,సుచరిత తదితరులు పాల్గొన్నారు.



## ధరలకనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలి: సీఐటీయు

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 13:*

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకనుగుణంగా పిల్లల మెనూ చార్జీని పెంచాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. హాలియాలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఎంఈవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం పెంచుతామని ఈప్రభుత్వ హామీ ఇచ్చిందని నేడు కేంద్రీకృత వంటవాల వైపు మొగ్గుచూపుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. గుడ్లను ప్రభుత్వమే అందించాలని లేదా గుడ్డుకు అదనం బడ్జెట్



కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54వేల కార్మికులు ఉన్నారని వీరి సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 13:*

ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేవైఎమ్ యువ మోర్చా సాగర్ అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హాలియాలో రామాలయం నుండి బస్టాండ్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతి ఒక్కరూ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ భక్తి చాటాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చెన్ను వెంకట్ నారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యులు మెండే



అనిల్‌కుమార్, భాస్కర్‌నాయక్, బాలాజీనాయక్, అంజినాయక్, మేదరి సైదులు, రాజేష్‌నాయక్, రవిచౌదరి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రేణికుంటలో ఉచిత వైద్య శిబిరం

*రాజాపేట ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ రేణికుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయ నేత్రాలయ ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సుష్మ, వారి బృందం గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు చేశారు. అవసరమైన సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బుజు శ్రీనివాస్, బూరుగు శేఖర్ రెడ్డి, ఐరేని శ్రీధర్, రేగొండ మాధవులు, బండి సిద్దులు, సిల్వేర్ ఆంజనేయులు, ఆడెపు వెంకటేష్, శ్రీధర్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం, శ్రీరాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

ఏడుగురు నిందితులు అరెస్టు

**23.53లక్షల విలువ గల 31 తులాల బంగారం, 1 కేజీ వెండి ఆభరణాలు మరియు 28000 నగదు, హోండా ఆక్టివా స్కూటి, ఇనుప రాడ్డు మరియు 4 సెల్‌ఫోన్లు స్వాధీనం,**

**గతంలో నల్గొండ, జనగామ మరియు రాచకొండ కమిషనరేట్‌లో సుమారుగా 30 చోరీ నేరాలు కలవు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**






*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండ జిల్లాలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మంగళవారం నాడు ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో పక్క సమాచారంతో నల్గొండ సిపిఎస్ మరియు తిప్పర్తి పోలీసులు సంయుక్తంగా కలిసి తిప్పర్తి పిఎస్ పరిధిలోని అనిశెట్టి దుప్పలపల్లి ఎక్స్ రోడ్డులో ఎస్‌హెచ్-2 వాహనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ వైపు వెళ్తున్న టిఎస్-05-ఎఫ్‌క్యూ-4066 నెంబర్ గల హోండా ఆక్టివా స్కూటి పైన వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా వారు పెద్ద సూరారం గ్రామ పరిధిలో 30-07-2024న పగటి పూట ఒక ఇంటి తాళం పగులగొట్టి దొంగతనం నేరం చేశామని చెప్పారు. వెంటనే వారిని స్కూటిని తనిఖీ చేయగా ఈ చోరీ నేరంలో దొరికిన బంగారు ఆభరణాలను ఈ నేరంలో ఉనయోగించిన ఇనుప రాడ్డును మొదటగా స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారు ఆభరణాలను మిర్యాలగూడలో అమ్మడానికి వెళ్తున్నామని పట్టుబడిన ఇద్దరు నేరస్తులు తెలిపారు. పట్టుబడిన నేరస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ముఠాలోని నలుగురు సభ్యులను చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో మరియు మరొక నేరస్తుడిని వలిగొండలో అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నేరస్తులను అందరిని విచారించగా నేరస్తులు అందరూ ఒక ముఠాగా ఏర్పడి నల్గొండ జిల్లాలో మరియు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొత్తం 12 నేరాలు చేశామని ఒప్పుకున్నారు. ఈ నేరాలకు సంబంధించిన 23.53 లక్షల విలువ చేసే 31 తులాల బంగారం, 1 కేజీ వెండి ఆభరణాలు, 28000 నగదును అలాగే ఈ నేరంలో ఉపయోగించిన హోండా ఆక్టివా స్కూటి, ఒక ఇనుప రాడ్డు మరియు 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నేరస్తుల వివరాలు 1. గుండెబోయిన మహేష్ తండ్రి: కుమార్ (లేట్), వయసు 29 సం., కులం: ముదిరాజ్, వృత్తి : టైల్స్ వర్కర్, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. 2. గుండెబోయిన మల్లేష్ తండ్రి: రాములు (లేట్), వయసు 45 సం., కులం: ముదిరాజ్, వృత్తి : మిర్చి బండి వ్యాపారం, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. 3. నూతి సతీష్, సత్యం తండ్రి: కృష్ణయ్య, వయసు 36 సం., కులం: ముదిరాజ్, వృత్తి : వ్యవసాయం, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. 4. బొడిగె అశోక్ (డి.ఎఫ్.పి) తండ్రి: సుదర్శన్, వయసు 37 సం., కులం: గౌడ్, వృత్తి : ట్రాక్టర్ డ్రైవర్, స్వస్థలం: మారమ్మ కాలనీ, వలిగొండ గ్రామం, యాదాద్రి-భువనగిరి మండలం జిల్లా. 5. గుండెబోయిన చంద్రం (చందు), తండ్రి: భిక్షమయ్య (లేట్), వయసు 30 సం., కులం: ముదిరాజ్, వృత్తి : చికెన్ సెంటర్, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. 6. బైరబోయిన స్వామి (శివమణి) తండ్రి: చంద్రయ్య, వయసు 36 సం., కులం: ముదిరాజ్, వృత్తి : టైల్స్ వర్కర్, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. 7. బడే బాలకృష్ణ (బాలు) తండ్రి: మల్లయ్య, వయసు 35 సం., కులం: ఎస్‌సి (మాదిగ), వృత్తి : టైల్స్ వర్కర్, స్వస్థలం: పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. ఈ దొంగల ముఠాలోని మరొక సభ్యుడు పరారీలో ఉన్నాడు). పైన పట్టుబడిన నేరస్తులలో ఒక్కరూ మినహా మిగిలిన నేరస్తులు అందరూ నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందినవారు. వీరిలో గుండెబోయిన మహేష్, గుండెబోయిన మల్లేష్ మినహా మిగిలిన వారు అందరు పాత నేరస్తులు వీరిపైన గతంలో నల్గొండ, జనగామ, రాచకొండ కమిషనరేట్ పలు పిఎస్ పరిధిలలో చోరీ నేరాలు కలవు. పట్టుబడిన నేరస్తులు గతంలో జైలుకు వెళ్లిన తమ బుద్ధి మార్చుకోకపోగా తిరిగి నేరాలు చేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం నేరస్తులు వారు తయారు చేయించుకున్న ఒక ఇనుప రాడ్డు సహాయంతో గ్రామాల్లో, పట్టణాల్లో తాళం వేసిన ఇండ్లను ఎంచుకోని రాత్రి, పగలు అనే తేడా లేకుండా చోరీ నేరాలు చేస్తూ పట్టుబడినారు. పట్టుబడిన నేరస్తులు చెప్పిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లాలోని తిప్పర్తి, కట్టంగూరు, చిట్యాల, నార్కట్‌పల్లి, నల్గొండ 2 టౌన్, మరియు రాచకొండ పరిధిలో మొత్తం 12 నేరాలు చేశామని తెలిపారు. ఈ నేరాలకు సంబంధించి బంగారు వెండి ఆభరణాలు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడంలో నల్గొండ డిఎస్‌పి శివరాంరెడ్డి పర్యవేక్షణలో నల్గొండ సిసిఎస్ ఇన్స్‌ఫెక్టర్ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండల్‌రెడ్డి, ఇన్స్‌ఫెక్టర్ శాలిగౌరారం, రాజు, ఎస్ఐ, తిప్పర్తి సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, లింగారెడ్డి, వహీద్ పాషా, రాము శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మరియు ఇతర సిబ్బంది సహకారంతో నేరస్తులను పట్టుకున్నారు. ఈ నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని జిల్లా ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ గెలిచి ఎనమిది నెలలు గడుస్తున్నా నిధులు రాకపాయే

: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

*చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త*

మునుగోడు నియొజవకర్గంలో ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి గెలిచి ఎనమిది నెలలు అవుతున్నా నేటి వరకు ఒక్క పైసా నిధులు తీసుకరాలేదని తాజా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, జిహెచ్ఎంసి నుంచి రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. తమ ప్రభుత్వ హాయాంలో చేపట్టిన పనులే తప్పా నేటి వరకు ఒక్క పైసా నిధులు తీసుకరాకపోగా మధ్యలో నిల్చిపోయిన పనులు సైతం పూర్తి చేయలేకుండా ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వ హాయాంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, నేడు అప్రకటిత విద్యుత్ కోతల మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తమ ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మీ చెక్కులనే పంపిణీ చేస్తున్నారు కానీ గత ఎన్నికల్లో ఇచ్చిన తులం బంగారం, రైతు బరోసా పథకంలో రూ.15 వేలు ఎక్కడా పోయాయన్నారు. అమలుకు నోచుకోని హామీలను గుప్పించి నేడు రైతులను, ప్రజలు మోసం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. రైతులకు భే షరతుగా ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. నిత్యం తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయిస్తూ భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా సంయుక్తంగా అభ్యర్థుల ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పాము కాటుతో రైతు మృతి

*నూతనకల్,13ఆగష్టు,ప్రభాతవార్త:*



పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని టీక్యాతండా గ్రామంలో జరిగింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్(36) సోమవారం తన వ్యవసాయ పొలంలో పాము కాటుకు గురికాగా, చికిత్స నిమిత్తం అతనిని సూర్యా పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని తండ్రి భూక్య చంద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్‌నాథ్ తెలిపారు.

# తూప్రాన్‌పేట రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొక్కరికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త*





సమీప బంధవుల చావుకు వెళ్లి వస్తూ ఓ వ్యక్తి అనంతలోకానికి వెళ్లిన సంఘటన మంగళవారం చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ యాదవరెడ్డి తెలిపిన ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్‌లోని యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న దుడ్డు గురువయ్య(42), దుడ్డు గోపాలకృష్ణలతో కలిసి విజయవాడలో సమీప బంధువుల అంత్యక్రియలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు వస్తున్న డిసిఎంలో హైద్రాబాద్‌కు వస్తున్న సమయంలో మంగళవారం ఉదయం తూప్రాన్‌పేట గ్రమ సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై ముందు వెల్తున్న లారీని డిసిఎం ఢీ కొట్టింది. ఈ డిసిఎంలో ప్రయాణిస్తున్న గురువయ్య తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందగా, గోపాలకృష్ణ కాలు, చెయ్యి విరిగి తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ మేరకు ఆయన కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి : ఆర్.కృష్ణయ్య

*బీబీనగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త*



రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో బీబీనగర్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఆర్.కృష్ణయ్య అన్నారు. మండలంలోని గుర్రాలదండి సబ్‌స్టేషన్ ఆవరణలో సిఎండి ముషారఫ్ అలీ ఆదేశాల మేరకు రైతు సదస్సును మంగళవారం నిర్వహించారు. గుర్రాలదండి సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు పలు విద్యుత్ సమస్యలను అధికారులకు విన్నవించారు. రైతుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు పనిచేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాంలో రైతులు ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యరకమంలో అసిస్టెంట్ ఇంజనీర్ దాచెపల్లి మనోహర్‌రెడ్డి, రైతులు, విద్యుత్ సిబ్బంది తదితరులున్నారు.

# పారిశుధ్య చర్యల్లో లోపం

–విష జ్వరాల బారిన మునగాల ప్రజలు

–అలసత్వం వీడి తక్షణమే చర్యలు చేపట్టాలి: కృష్ణ





**మునగాల ప్రభాతవార్త:** గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు మునగాల గ్రామంలోని పరిసర ప్రాంతాలు అపరిశుభ్ర వాతావరణంలో దోమల ఈగలు వ్యాప్తితో గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడుతూ మంచం పడుతున్నారని, తక్షణమే అధికార యంత్రాంగం అలసత్వం వీడి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో వారు ప్రత్యక్షంగా పర్యటిస్తూ స్థానిక ప్రజలు పడుతున్న అనారోగ్య సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాలలో ఏ వీధిలో చూసిన చెత్తాచెదారం, డ్రైనేజీ మురుగు కాలువల నీరు నివాసగృహాల్లోని వ్యర్థపు నీరు, వర్షపు నీరు నిలన ఉండి వాటిల్లో చెత్తాచెదారం, దోమలు, ఈగలు విజృంభిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉన్నదని, తద్వారా నివాస గృహాల్లోకి ఈగలు, దోమలు విపరీతంగా రావడం మూలాన గ్రామంలోని ఏ ఇంట చూసినా చికెన్ గునియా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాల సోకి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్‌లో అపరిశుభ్ర వాతావరణంతో వచ్చే సిజనల్ వ్యాధులు అరికట్టడంలో, దోమల మందు పిచికారి, డ్రైనేజీ వ్యవస్థని పరిశుభ్రం చేయించడం, మురికి కాలువల్లో చెత్తాచెదారం ఎత్తి వేయించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి ముందస్తు సహాయక చర్యలు చేపట్టడంలో స్థానిక అధికార యంత్రాంగం అలసత్వం మూలాన నేడు గ్రామంలో ఎక్కడ చూసిన అనారోగ్యంతో మంచం పడుతున్న నివాసాలే కనిపిస్తున్నాయని, ఇప్పటికైనా తక్షణమే స్థానిక అధికార యంత్రాంగం స్పందించి గ్రామంలోని ప్రతి వీధిలో మరుగు కాలవని పరిశుభ్రం చేయించాలని, చెత్తాచెదారం ఎత్తివేంచి బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ గ్రామం మొత్తం దోమల మందు పిచికారి చేయడం ప్రతి ఇల్లు జరపీడితుల సర్వే చేసి వారికి తగిన మందులు పంపిణీ చేయడం వంటి చర్యలు చేపట్టాలని, లేని ఎడల తాము ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని వారు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్‌లపై పోరు

–మా వాటా మాకే

–పుస్తకావిష్కరణ



**కోదాడ ప్రభాతవార్త:** చట్టసభల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని బీసీ కులగణన చేయాలని డిమాండ్‌కు బలం చేకూరుస్తూ బీసీల ఐక్యత గురించి తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ రచించిన మా వాటా మాకే పుస్తక ఆవిష్కరణ పట్టణంలో మంగళవారం ఆవిష్కరించబడింది. ఎవరికోసం పుస్తకం రచించబడిందో ఆ ఉత్పత్తి కులాల వరి చేత ఆవిష్కరించబడడం విశేషం. ఈ పుస్తకావిష్కరణ కోదాడ పట్టణ పరిధిలో న్యాయవాదులు, విద్యావంతులు, తెలంగాణ ఉద్యమ కారులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు, వివిధ కుల సంఘాలు, చేతివృత్తుల వారు పుస్తకావిష్కరణ గావించారు. ఒకే రోజు పట్టణ పరిధిలో బీసీ వర్గాలకు చెందిన రిజర్వేషన్‌లపై పోరు పుస్తకావిష్కరణ వినూత్నంగా జరగడంతో పట్టణంలో రిజర్వేషన్ల చర్చ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు నాలం రాజన్న, ఈదుల కృష్ణయ్య, గట్ల నరసింహారావు, పాలేటి నాగేశ్వరరావు, ఉయ్యాల నరసయ్య, బెల్లం కొండ గోవర్ధన్, కొండ బీమయ్య, కెవి రావు, వెంకటాచలం, శరత్ కుమార్, తాటి మురళి, మార్కండేయ, బడుగుల సైదులు, పాండురంగ చారి, వీర బ్రహ్మచారి, చిన్నప్ప, జానకిరామ్, బ్రహ్మానందం, వేణు కుమారు, చంద్రం, నరసమ్మ, మీనాక్షి, హేమలత, బీసీ నాయకులు డీఎస్ స్వామి, నాయకులు ప్రగతిశీల భావాల విద్యావంతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టాలి

*నడిగూడెం,ఆగష్టు13, ప్రభాతవార్త :*

బీసీల కులగణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కులగణన చేపడుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు బీసీలు ఉన్నారని అన్నారు. విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయ పరంగా వివిధ రంగాలలో వెనుకంజలో ఉన్నందున కులగణన చేపట్టి రావాల్సి న రిజర్వేషన్‌లను అమలు చేయాలని కోరుతున్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల సంఘటితమై ఓటు హక్కును వినియోగించుకుని కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చామని అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 మాసాలు అయినా కులగణన చేయకపోవడం బీసీలను విస్మరించడమేనని అన్నారు. కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు అమలు పరిచి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని కులసంఘాలతో మండల, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచి హక్కులను సాధించుకుంటామని అన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లను స్థానిక సంస్థల్లో అమలు జరిగేలా ఉద్యమిస్తామని అంటున్నారు.

# జనజాగరణను విజయవంతం చేయాలి

*నడిగూడెం,ఆగష్టు13, ప్రభాతవార్త :*

ఆగష్టు 14 సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు జరిగే జనజాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కార్మిక ప్రజా రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. డిజిల్ ,పెట్రోల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచారని, పార్లమెంట్‌లో రైతు వ్యతిరేక మూడు చట్టాలను నిరంకుశం ఆమోదం చేసినప్పటికి కార్మిక, కర్షక, రైతు ఉద్యమాలతో వెనక్కి తీసుకోకతప్పలేదని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశాన్ని మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. వ్యవసాయ బడ్జెట్ రైతులకు అనుకూలంగా సవరించాలని అన్నారు. వివిధ సమస్యలపై నిర్వహించే జనజాగరణ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వయనాడ్ వరద బాధితులను ఆదుకోండి

**కోదాడ ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతాల్లో ఇటీవల వచ్చిన వరదలకు అనేకమంది మృతి చెందటంతో పాటు అనేక మంది క్షతగాత్రులు అయిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళ వారం విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రం వయానాడ్‌లో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు అక్కడ ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల సేకరణలో ములకలపల్లి రాములు, జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకటరెడ్డి, ముత్యాలు, ఎస్కే సైదా, దాసరి శీను, ఏనుగుల వీరాంజనేయులు, సుంకు శీను, కొండమీది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






# ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

–ధరణి అర్జీదారుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

–అనంతగిరి మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**కోదాడ ప్రభాతవార్త:** అనంతగిరి మండల కేంద్రంలో ఇరవై ఎకరాల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గుత్తేదారులకు సూచించారు. హాస్టల్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. అనంతరం కోదాడ మండలంలో ధరణి సమస్యల పరిష్కారానికి అర్జీలు పెట్టుకున్న అర్జీదారుల వద్దకు నేరుగా వెళ్లారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్య లు స్వయంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యానారాయణ, తహసిల్దార్ సాయి గౌడ్, ఆర్ఐ రాజేష్, సర్వేయర్ పాల్గొన్నారు.

# చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లు పెంచాలి

*నడిగూడెం ప్రభాతవార్త:*

బీసీలకు చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎండి.ఖలీల్ అహ్మద్ అన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, నడిగూడెం వాస్తవ్యులు జూలూరి గౌరీ శంకర్ వ్రాసిన మా వాటా మాకే పుస్తకంను మంగళవారం మండల పరిధిలోని నడిగూడెం, సరిపురం గ్రామాలలో బీసీలు వివిధ కుల వృత్తులు చేసుకునే వారితో కలిసి ఆవిష్కరించి పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీల జనాభా ప్రకారం చట్ట సభలలో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌ల వాటాను పెంచాలని, జరిగే పోరులో బీసీ కులాలందరూ పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కులాలకు చెందిన నాయకులు ఒట్టుకూటి చలపతి, చారాల వెంకటాచారి, కస్తూరి లక్ష్మయ్య, పుట్ట కనకయ్య, దున్న అంజయ్య, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలికి దరఖాస్తులు ఆహ్వానం

*కోదాడ ప్రభాతవార్త:*

కోదాడ, అనంతగిరి మండలాల పరిధిలోని పలు దేవాలయాల ధర్మకర్తల మండలిల ఏర్పాటుకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో తుమ్మల వెంకట చలపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని గుంటి రంగనాథస్వామి దేవాలయం, తమ్మర గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం, తమ్మరబండపాలెం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అనంతగిరి మండల కేంద్రంలో రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవాలయాలకు ధర్మకర్తల మండలకి ఆసక్తి గలవారు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలను ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఇక నుండి ప్రతి మంగళవారం "రైతు నేస్తం"




**నార్కట్‌పల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త** సమాజానికి హానికరమైన మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని , క్షణికమైన ఆవేశానికి, మాదకద్రవ్యాల వాడకానికి లోనై యువత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా సంఘ విద్రోహ క్యాక్రమాలకు పాలుపడుతున్న నేపథ్యంలో ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉంచందుకు రైతులు కూడా తమ వంతు సహకారంగా పండించే ప్రతి పంటను నమోదు చేసి గంజాయి పెంపకం దారులను పసిగట్టేందుకు అధికారులకు మరియు పోలీసులకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని మండల వ్యవసాయ అధికారులు మరియు పోలీసులు కోరారు.మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో కలిసి మాట్లాడారు.గంజాయి పండించే రైతుల వివరాలు అధికారులు నమోదు చేసుకుని భవిష్యత్తులో అటువంటి రైతులకు రైతు సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతుభీమా , రైతు భరోసా వంటివి అందించబడవని తెలిపారు.ఇకమీదట ఇటువంటి అవగాహన కార్యక్రమాలను ప్రతి మంగళవారం "రూతు నేస్త ం" గా నిర్వహించబడతాయని , ఎక్కడైనా ఇటువంటి మాదక ద్రవ్యాల సాగు, వాడకం గురించి తెలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక ఎస్‌హెచ్‌ఓ మరియు ఏఎస్సై, నకిరేకల్ ఏడిఏ రామారావు నాయక్, ఎఫ్‌టిసి రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ వీరప్ప, మండల వ్యవసాయ అధికారి, అన్ని క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మూడు రంగుల గాజులు పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ఈసి విద్యాసాగర్ పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అందె నరేష్ మూడు రంగుల గాజులను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ల భాస్కర్‌చారి, ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్, బైకని నరేందర్, గౌస్‌పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఆర్వో వాటర్ ప్యూరిఫైడ్స్ అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురంలోని ప్రభుత ్వ అంగన్‌వాడీలకు, జెడ్పీ ఉన్నత పాఠశాలకు సురక్షిత ఆర్ఓ ఫిల్టర్ వాటర్ బాటిల్స్‌ను నంది వాటర్ సంస్థ సహకారంతో సమకూర్చగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు రజిత, రజనీకుమార , కుశలవలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తమవంతు కృషి చేయడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, నాంది వాటర్ సిబ్బంది శ్రీనివాస్, నాగరాజు, భాను, ఆశ్విన్, మహేందర్‌నాథ్, మాదవి, జ్యోతి, బాలరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది చంద్రకాంత్ తదితరులున్నారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

*బీబీనగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎయిమ్స్ మానసిక వైద్య విభాగం వైద్యులు సాయికృష్ణ టిక్క అన్నారు. మండలంలోని కొండ మడుగు ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నషముక్త భవారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎయిమ్స్ మానసిక వైద్య విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥శిల్పిని పర్యవేక్షణలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగంతో ఏర్పడే ముప్పుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత మత్తుకు, మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాన్ని కోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై ఆరోగ్యం చెడి పోయిన వారు వైద్యం కోసం 14446 హెల్ప్‌లైన్‌ను సంప్రదించి సలహాలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥జిఆర్.శ్రావణ్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉమాదేవి, ఎయిమ్స్ వైద్య బృందం ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హార్ ఘర్ తిరంగా ర్యాలీ

*చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త*




బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించగా, విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ జెండాను చేతపట్టుకుని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకుని దేశ రక్షణ కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, పబ్బు వంశీ, చింతకింది కిషోర్, దూడల భిక్షం, రామనగోని శంకర్, బత్తుల జంగయ్య, ఆలె చిరంజీవి, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, చింతపల్లి వినయ్, అంతటి నరేష్, పందుల శరత్, మల్లారెడ్డి, శ్రీను, శివ, పవన్, సంతోష్, మంజునాథ్‌రెడ్డి, సాయి, సన్ని, విక్రమ్ తదితరులున్నారు.



## రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**నడిగూడెం,ఆగష్టు13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామ క్రాస్ రోడ్డు నుంచి కిలోమీటర్ వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నందున బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. యేండ్ల తరబడి రోడ్డు నిర్మాణంచే పట్టకుండా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. గుంతలు పడి కంకర తేలి పాదాచారులు సైతం నడిచివెళ్ళలేని పరిస్థితి నెలకొందని అన్నారు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టలేదని అన్నారు. కిలోమీటర్ రహదారిపై ప్రయాణం ప్రాణాంతకంగా మారిందని అన్నారు. పలు వాహనాలు కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సతీష్ కోరారు.




## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

...ఎస్ఐ యాదయ్య



**చింతపల్లి,13ఆగష్టు,ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. యువత మాదకద్రవ్యాలబారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, కళాశాలలు, ఇతర ప్రాంతాలలో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తు చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత విజయాలను చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాని అన్నారు.మండలంలో గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకు కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

## మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు వెళ్లిన

..ఎమ్మార్పిఎస్ నాయకులు

*చింతపల్లి ,13ఆగష్టు,ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుండి హైద్రాబాద్ గడ్డపై మొదటిసారి అడుగుపెడుతున్న సామాజిక ఉధ్యమ నేత మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు చింతపల్లి మండల ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మాదిగల విజయదండోరా కార్యాక్రమానికి హైద్రాబాద్ బయలు దేరారు.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏళ్లుగా దండోరా ఉధ్యమాన్ని నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణను మందకృష్ణ మాదిగ సాధించారన్నారు.విజయోత్సవంతో హైద్రాబాద్‌కు వస్తున్న వేళ భవిష్యత్తులో మరో 10ఏళ్లపాటు ఎవరూకూడా చేయలేనివిదంగా స్వాగతం పలకడానికి బయలుదేరినట్లు తెలిపారు.ఊరంతా కదిలి ఉప్పెనలా రాజధానికి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూర్ కృష్ణమాదిగ,ఎర్ర వెంకటయ్య మాదిగ, తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ బావాండ్లపల్లి చెన్నయ్య,ఆరేకంటి డవలయ్య, మాసని పెద్దయ్య, ఆరెకంటి దశరథ, గ్యార యాదయ్య, అందుగుల రాములు,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి





..వైద్యులు సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

..జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

***మునుగోడు,13ఆగష్టు,ప్రభాతవార్త:***

అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేవిదంగా వైద్యులు దృష్టిసారించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టర్ మునుగోడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్,ల్యాబ్,టెస్టింగ్ రిపోర్టులను పరిశీలించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ఈ అంశంపై ఎక్కువ దృష్టి సారించాలని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.నమోదు అయిన గర్భిణీల వవరాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి వంటగది,పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు అంచనాలు రూపొందించి పంపాలని ,విద్యార్థులను విద్యతోపాటు క్రీడలపట్ల ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిదంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు.భవనం శిధిలావస్థలో ఉండటం గమనించి భవన మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ ఈఈని ఆదేశించారు. అప్పటి వరకు పక్కనే ఉన్న స్త్రీ శక్తి భవనంలోకి మార్చాలన్నారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ శ్రీనివాస్, ఎంపిడివో పూజ, తహసీల్దార్ ఎం.నరేందర్, మండల వైద్యాధికారులు నర్మద,మాధురి, డిప్యూటి తహసీల్దార్ నేలపట్ల నరేష్, పిఆర్ఎఈ సతీష్‌రెడ్డి, ఎంపివో స్వరూపా రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తు రవీందర్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# సమాజంలో మార్పు రావాలంటే విద్యార్థులు విద్యలో రాణించాలి

..ఎస్ఐ కె.రంగారెడ్డి

***మర్రిగూడ,13ఆగష్టు,ప్రభాతవార్త:***

సమాజంలో మార్పు రావాలంటే విద్యార్థులు విద్యలో రాణించాలని, అందుకు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కృషి చేయాలని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి అన్నారు.ఖుదాబక్షుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90మంది విద్యార్థులకు టై,బెల్టు,క్రీడా వస్తువులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్ప్రభావాలగురించి ,సోషల్ మీడియాను బాల బాలికలు కేవలం జ్ఞానం గురించి మాత్రమే వినియోగించాలని అవగాహన కల్పించారు.పాఠశాలకు టై,బెల్టు,క్రీడా వస్తువులను ఆ గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాతంగి నవీన్ తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ ఫలితాలు సాధించిన



వారికి 5,116,3,116 బహుమతులను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కె.హరిప్రసాద్, ఎస్ వెంకటేష్, సేవక్ నెట్ సేవా నిర్వాహకులు ఎన్,గణేష్,ఎస్.వినయ్, కె.నర్సింహ, ఎస్.శ్రవణ్,ఎం.సాయి, ఎస్.సాయి,వి.తిరుమలేష్, ఎం.కుమార్,ఎం.ప్రవీణ్ కుమార్,పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర

***చండూరు,13ఆగష్టు,ప్రభాతవార్త:***



భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని మోడి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, మనలో ఉన్న జాతీయ భావాలను తెలియజేస్తూ ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యం వారి ఆశయాలతో ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి చండూరు మున్సిపల్ అధ్యక్షులు దోటి శివకుమార్, బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం, సముద్రాల వెంకన్న, బూత రాజు శ్రీహరి, నరేందర్‌రెడ్డి,తడకమళ్ల శ్రీధర్,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,బొబ్బిలి శివకుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్య దర్శి అనపర్తి యాదగిరి, జిల్లా నాయకులు పేర్ల గణేష్, సోమశంకర్, మాదగోని స్వామి, బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్, చిట్టిపోలు వెంకటేష్, బూతురాజు వేణు, గండూరి మల్లి రాజు, వెంకన్న పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలి

: చందా మహేందర్‌గుప్తా

***బీబీనగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త***

భారతీయ జనతా యువమోర్చా బీబీనగర్ మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్ అధ్యక్షతన హర్ ఘర్ యాత్రలో భాగంగా విద్యార్థి యువజన తిరంగా యాత్రలో భాగంగా విద్యార్థి యువజన తిరంగా ర్యాలీ మంగళవారం నిర్వహించారు. అనతంరం స్థానిక పోచంపల్లి చౌరస్తా వద్ద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు యువకులు, దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని, ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశంపై ప్రేమ పెంచుకుని జాతీయవాదులుగా మారాలన్నారు. దేశంలో ప్రతి ఒక్క భారతీయుడు తమ ఇంటిపై విధిగా జాతీయ పతాకాన్నా ఎగువేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, హర్‌గర్ యాత్ర జిల్లా కన్వీనర్ భువనగిరి సదానందంగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, యువమోర్చా నాయకులు పంజాల వంశీ, కోతి ప్రదీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఆర్థిక సహాయం అందజేత

***మునుగోడు,13ఆగష్టు,ప్రభాతవార్త:***



ఇటీవల మండల కేంద్రానికి చెందిన మిర్యాల వెంకటేశ్(60) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించగా, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండారి రఘు,ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, నిసార్, సాయిరాం,పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలపై రైతులకు అవగాహన సదస్సు

***చింతపల్లి,13ఆగష్టు,ప్రభాతవార్త:***




చింతపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిరుధాన్యాలు,మొక్కజొన్న పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు చర్చించారు. అనంతరం వ్యవసాయశాఖ,పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఏఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని గంజా సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించారు. రైతులను ఉద్దేశించి ఏవో శ్రావణ కుమారి మాట్లాడుతూ గంజాయి సాగు చేసే రైతుకుల ప్రభుత్వ పథకాలు వర్తించవని, ఎక్కడైనా గంజాయి సాగు జరుగున్నచో తమకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమలో చింతపల్లి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నరసింహ, మధు,అరుణ,మాధురి, శ్రీలత, మౌనిక,రైతులు పాల్గొన్నారు.

# సాయినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

***చింతపల్లి,13ఆగష్టు,ప్రభాతవార్త:***

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి బాబా దేవాలయాన్ని మంగళవారం సిరుపపూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి,ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డిలు దర్శించుకున్నారు.నాగార్జున సాగర్ సుంకిశాల హైద్రాబాద్ వాటర్ సప్లై టెర్మినల్ గోడ కూలిపోవడంతో సందర్శించేందుకు వెళుతూ మార్గమధ్యలో చింతపల్ల సాయినాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు.వారివెంట బిజెపి హస్తినాపురం డివిజన్ ఇన్చార్జ్ కొట్టం నరేష్ యాదవ్, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి పగిడిమర్రి గిరిబాబు, హెడ్‌కానిస్టేబుల్ సత్య నారాయణ పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖల ఆధ్వర్యం లో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని రైతులకు, గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల ఎంతో మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్‌శాఖ కృషి చేస్తుందని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో గంజాయి వినియోగం, రవాణా ఎక్కువగా ఉందని వీటిని నియంత్రిం చేందుకు మిషన్ పరివర్తన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు 100




లేదా 8712670187 నెంబర్లకు సమాచారం అందించి, మాదక ద్రవ్యాల నిషేదిత జాబితాలో చిట్యాల మండలం పేరును నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మోపిన్, కృష్ణమూర్తి, మనీష, హోంగార్డు యాదయ్య, నాయకులు పల్లపు బుద్దుడు, కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, బోడ్డు శ్రీను, జనపాల శ్రీను, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

*చిట్యాల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న, చిరుధాన్యాల సాగులో పాటించాల్సిన మెలుకు వలు, యాజమాన్య పద్దతులపై నిపుణలపైన వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళ వారం దృశ్య, శ్రవణ ప్రసార మాధ్యమం ద్వారా రైతులకు దృశ్యాలను చూపిస్తూ, అవగాహన కల్పించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లా డుతూ చిరుధాన్యాలు మనిషి ఆహార అలవాటులో భాగస్వామ్యం చేసు కోవాల్సి ఉందన్నారు. రైతులకు చిరుధాన్యాల సాగులో వినియోగించాల్సిన ఎరువులు, పురుగు మందులపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. వాటిని ప్రతి ఒక్కరు గుర్తించి సాగు చేయడమే కాక వాటిని వినియోగించు కోవాలని సూచించారు. రైతులు గంజాయి వంటివి సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా రైతు భరోసా, రైతుభీమాతో పాటు రుణమాఫీ మొదలైనవి ఇవ్వ బడవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మోపిన్, కృష్ణకుమారి, మనీష, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, హోంగార్డు యాదయ్య, నాయకులు పల్లపు బుద్దుడు, కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక మార్గంలో పయనించాలి

**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ**





**చిట్యాల రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక మార్గంలో పయనిస్తే ఒత్తిళ్ళ నుంచి ఉపశమనం పొందడంతో పాటు మాన సిక ప్రశాంతత కలుగుతుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు శివారులో జాతీయ రహదారి ప్రక్కన గల ఆంజనేయస్వామిని ఆయన మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో నవీన్‌కుమార్, అర్చకులు వల్లూరి నిఖిల్‌శర్మ, వల్లూరి భానుప్రకాష్ శర్మలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. సహాయమంత్రి దేవాలయాన్ని సంద ర్శించారు. ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అర్చకులు ఆంజనేయస్వామి వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లారెడ్డి, రమేష్ ఉన్నారు.

# మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకం

*చిట్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా స్వాతంత్ర పోరాటం చేసిన మహనీయులకు స్మరించుకోవడం అవసరమని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్య దర్శి మాస శ్రీనివాస్ అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ మహాత్మా పూలేల విగ్రహాలను శుద్ధి చేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన లింగస్వామి, బిజెపి మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహగౌడ్, పొలిమేర నరసింహ, చికిలంమెట్ల అశోక్, గంజి గోవర్ధన్, గుండాల నరేష్ గౌడ్, పికే వెంకన్న, భానుక ఉదయ్, గరిషే నరేష్, పున్న విష్ణు, చెన్నోజు సాయికిరణ్, నరేంద్రచారి, మణిచంద్ తదితరులున్నారు.



# హుండీ ఆదాయం రూ.36.5 లక్షలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత 60 రోజులుగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో ఆలయ అధికారులు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు. అమ్మ వారి ఆలయ హుండీ ఆదాయం రూ.4,51,460/- స్వామి వారి హుండీ ఆదాయం రూ.32,08,490/- మొత్తం రూ.36,59,950/- వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నల్లగొండ బ్రాంచి హెచ్‌డిఎఫ్‌సి సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.






# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దైద రవిందర్

*నకిరేకల్ 13 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డు పద్మశాలి కాలనీలో జ్వరాలతో బాధపడుతున్న రాపోలు నగేష్, రాపోలు ఇందిరమ్మ, రాపోలు వెంకటేష్, లక్ష్మణ్, బాల్నె శ్రీనివాస్, సుజాత, పెండెం లక్ష్మి, నరసయ్య, చామల శోభ, జానకిరాముడు, పద్మలు జ్వరంతో బాధపడుతున్న వారికి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి వారి యోగ క్షేమాలు తెలుసుకున్న రవిందర్ మరియు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సెల్ నాయకులు ఒంటెపాక వెంకన్న, తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెపాక సోమేష్‌కుమార్‌ల మాతృమూర్తి ఒంటెపాక ఎల్లమ్మ దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి దైద రవిందర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.

# వాయినాడ్ వరద బాధితులను కేంద్రం ఆదుకోవాలి

*చిట్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం ఆ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకోవాలని విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి నర్సింహ, ఏళ్ళ మారయ్య, బండారు శంకరయ్య, బూరుగు విజయ్‌కుమార్, మామిడి హన్మంతు, జిట్టరమాదేవి, బొలుగూరి రాధిక, బేబి తదితరులు పాల్గొన్నారు.

# ఘర్‌ఘర్ తిరంగా

*నార్కట్‌పల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త*



స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఘర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు ఇంటిపై జాతీయ జెండాను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గతుకుల రోడ్డుకు అతుకులు ఎప్పుడో...?

**చిన్నపాటి వర్షానికే అధ్వాన్నంగా మారుతున్న రోడ్లు**
**ప్రమాదకరంగా మారిన గుంతలు**
**రాకపోకలకు తప్పని తిప్పలు**
**పట్టించుకోని సంబందిత అధికారులు**
**బిటి రోడ్డు వేయాలని గ్రామస్తుల మొర**

*మోతె,13ఆగష్టు,ప్రభాతవార్త:*



అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి.చిన్న వర్షానికే చిత్తడిగా మారి ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని మండలంలోని వివిద గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులతోపాటు వివిద పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లేవారు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు.వర్షంపడి గుంతల్లో నీరు నిలుస్తుండటంతో రోడ్డు ఏదో.. గుంత ఏదో అర్థం కాక వాహనదారులు ప్రమాదాలబారిన పడుతునానరు. ఇలాంటి రోడ్లపై ప్రయాణించాలంటే నరకం కనబడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలో ప్రధానంగా అన్నారిగూడెం నుండి కరక్కాయల గూడెం వరకు, కరక్కాయల గూడెం నుండి నర్సింహాపురం, ఉర్లుగొండనుండి సర్వారం వరకు ,నరసింహాపురం నుండి రంగాపురం తండా వరకు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.వర్షం పడిందంటే కంకర రోడ్డుపై ప్రయాణం ప్రజలకు నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలముందు ఆయా గ్రామాల రోడ్ల నిర్మాణ పనులకు హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ పనులు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి.ఈ రోడ్లపై ప్రయా ణించాలంటేనే ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు.అయినప్పటికీ సంబందిత అధికారులుగాని,నాయకులుగాని పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పవచ్చు.గత కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ రహ దారులు ధ్వంసం అయ్యాయి.ద్విచక్రవాహనదారులతో పాటు అవ సరాల నిమిత్తం వచ్చే భారీ వాహనాలకు ఈ రోడ్లపై వెళ్లాలంటే చుక్కలు కనిపి స్తున్నాయి.గుంతలమయంగా మారిన ఈ రోడ్లకు మరమ్మత్తు చేపట్టి నూతన బిటి రోడ్లు ఎప్పుడు వేస్తారోనని ,ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడో అని వాహన దారులు,ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలని గ్రామాల ప్రజలు ,ప్రయాణికులు కోరుతున్నారు.

# అన్నదాతల కొంపలు ముంచిన కేవైసీ నమోదులు

**మొదటి పేజి తరువాయి :**

కారణాలతో రుణమాఫీ అందకుండా పోయిందని క్షేత్రస్థాయిలోని అధికారులకు ధరఖాస్తులు చేసుకున్నారు. నో డాటా ఫండ్ కింద 338 ధరఖాస్తులు రాగా .. 235 మంది కుటుంబసభ్యుల నిర్ధారణ చేయాల్సిన దాని కింద ధరఖాస్తులు చేసుకున్నారు. కొత్త పట్టాదారుపాస్‌పుస్తకాలు పొందకముందే గతంలో ఉన్న టైటిలీడ్‌ను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి పంట రుణాలు పొందామని, 59 మంది ముగిసిన ఖాతాలు ఫలితంగా తమకు రుణమాఫీ జరగలేదని 41 మంది, ఆధార్‌లో ఒకపేరు, లోన్‌ఖాతాలో మరొకపేరు నమోదు అయ్యిందని, వీటిని సరిచేయాలంటూ మరో 109 మంది లబ్ధిదారులు క్షేత్రస్థాయిలోని అధికారులకు వేరువేరుగా రైతులు ధరఖాస్తులు చేసుకున్నారు. తీసుకున్న రుణానికి డిశంబర్ 9, 2023 నాటికి వడ్డీ అధికంగా ఉండడంతో రుణమాఫీ జాబితాలో చోటు దక్కని రైతులు సైతం అధికారులకు లిఖితపూర్వకంగా తమ గోడును విన్నవించుకున్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ అధికారుల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు 32 కేటగిరిల ఆధారంగా రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఇదే పరిస్థితి నల్గొండ, సూర్యాపేట జిల్లాలో నెలకొన్నది. తొలి, మలి విడతలో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మరో రెండు రోజుల్లో రూ.2లక్షలోపు పంట రుణాలు పొందిన రైతుల ఖాతాలో రుణాలు అందుబాటు చేసే ప్రక్రియను వేగవంతంగా కసరత్తు అధికారులు పూర్తి చేస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో అర్హులై ఉండి చోటుదక్కని లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించకుండా కేవలం ధరఖాస్తుల స్వీకరణకే పరిమితం అయ్యారు. ఈ నెల 15లోపు రుణమాఫీ ప్రక్రియకు ముగింపు పలికేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటున్న తరుణంలో కేవైసీ వివరాలను నమోదు చేయడంలో దొర్లిన తప్పులకు తోడు సాంకేతిక సమస్యలను తొలగించడంలో జరుగుతున్న జాప్యంపై గ్రామీణ ప్రాంతాల్లోని కొంతమంది రైతులు ఉసూరుమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరినట్లు అవుతుంది. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో తొలి, మలి విడత సుమారుగా 53,428 మంది రైతులకు గాను సుమారుగా 369.62కోట్లు రైతుల అప్పుల ఖాతాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# లక్ష్యసాధనపై దృష్టి సారించాలి

**-రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని, చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో పయనింప చేస్తుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భూక్య దమోదర్ తన తల్లి భూక్య లక్ష్మి జ్ఞాపకార్ధం ఇమాంపేట మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినీలకు అందజేసిన బెడ్ షీట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తాను పాఠశాలను దత్తత తీసుకొని ఇప్పటికే 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే రూ.3లక్షలతో తలుపులు కిటికీలను రిపేరు చేయించడంతో పాటు బెంచీలకు రంగులు వేయించినట్లు వివరించారు. మోడల్ స్కూల్ సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించగా ఆయన ఏడు లక్షలు కేటాయించడం హర్షనియమన్నారు. విద్యార్థులు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజం అభివృద్ధి చెందితే దేశం బాగుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను మోడల్ స్కూల్‌కు కంప్యూటర్‌లు అందించచేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్‌లో సీట్లు సాధిస్తారని ప్రిన్సిపాల్ చెపన్పడం అభినందనీయమన్నారు. పాఠశాలకు మంచి ప్లేగ్రౌండ్, సిసి రోడ్డు, బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ పూలమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, దాత భూక్య దామోదర్, ప్రిన్సిపాల్ శంకర్ నాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ హుస్నేన బేగం, నాయకులు వల్దాస్ దేవేందర్, ప్రభాకర్, ఉపేందర్‌పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో బిజెపి ర్యాలీ

*కట్టంగూర్,ఆగస్టు 13,ప్రభాతవార్త*

కట్టంగూర్ మండలం అయిటిపాములలో కట్టంగూర్ మండల అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గారి అద్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు మంగళవారం చిన్నరులతో జాతీయ జెండాలు పట్టుకొని రాలి తీయడం జరిగింది. ఈసందర్భముగా పబ్బు వెంకటేశ్వర్లు చిన్నరులతో భారత మాతాకి జై అంటూ నినాదాలు చేయించారు. అందరు బాగా చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, దేశబోయిన వెంకన్న, నీలం నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిలిపివేయాలి

**వ్యాపార సముదాయాలలో తనిఖీలు**

*చండూరు,13ఆగష్టు,ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అన్నిరకాల వ్యాపార సముదాయాల యాజమాన్యం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిలిపి వేయాలని మున్సిపల్ మేనేజర్ ఆర్.అరుణకుమారి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆదేశాలమేరకు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వ్యాపార సముదాయాలలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై తనిఖీలు నిర్వ హించారు.ఈ తనిఖీలలో 10 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి జరిమానా విధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార సముదాయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు కొనుగోలులో వినియోగిస్తే సీజ్ చేయ డంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.ఈ తని ఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.సాయి భరద్వాజ్, వార్డు అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఅర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**: ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

*మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త*



వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై అసుపత్రిలో చికిత్స పొందిన 41 మంది బాధితులకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజక వర్గంలో రూ.14,40,500 విలువ గల చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన, నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయి: ధర్మానాయక్

*మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్ అన్నారు. మంగళవారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, కబడ్డీ క్రీడలను నిర్వ హించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు ఉపేందర్, ముంతాజ్, కొర్ర కృష్ణకాంత్ నాయక్, తావుర్య, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకట్రాం రెడ్డి, బేబిరాణి, వినోద, కాంతయ్య, కరుణాకర్, సుప్రజ, సీమా, నస్రీన్, పేరయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ జీవితభీమాతో కుటుంబాలకు ధీమా

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త*

శ్రీరామ్ జీవిత భీమా పొందిన పాలసీదారుల కుటుంబాలకు అర్థిక ధీమా కల్పిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం స్థానిక హనుమాన్‌పేటలోని శ్రీరామ్‌లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ధనావత్ రవీంద్రనాయక్ అగస్టు 2022 సంవత్సరంలోశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఏజెంట్ పాలుట్ల బాబయ్య ద్వారా జీవిత భీమాపాలసీ తీసుకొని మార్చి 2024న అకస్మికంగా మృతి చెందారు. మృతుని కుటుంబానికి కంపెనీ అందించిన భీమా మొత్తం 61 లక్షల 20వేలు నామిని అతని భార్య ధనావత్ సక్కుబాయి బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. కంపెనీ అందజేసిన రూ.61,20,000 భీమా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారునికి



అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితభీమా పొందినట్లయితే మరణాంతరం పాలసీదారుల కుటుంబాలకు అర్థికపరమైన ధీమాను కల్పించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డివిజనల్ మేనేజర్ పెండ్లి రాజిరెడ్డి, సేల్స్ అఫీసర్ బాబయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులుముండ్లగిరి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

### -కులగణనతోనే ఆర్థిక అంతరాలు తగ్గుతాయి

### -ఎనగందుల మల్లేష్ నేత

*తుంగతుర్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

జానాభాలో 60శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని, ఐదు నుంచి 10శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50శాతం పైబడి పదవులు దక్కించుకుంటున్నారని రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపాదికన కెటాయింపులు జరగాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేష్ నేత అన్నారు. మంగళవారం ఆయన బీసీ సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశంలో 52శాతం జనాభా కలిగి ఉన్న బీసీలు నేటికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. న్యాయ సాధనకు కుల గణన చేపడుతామని 2018లో అప్పటి హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటు ప్రకటించారని, కానీ నేటికి అది అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టాలని అన్నారు. అదేవిధంగా



చట్టసభలలో బీసీలకు 55శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల రిజర్వేషన్ల పెంపు తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాధాన్యతను కల్పించడంతో పాటు తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు కెటాయించాలని కాంగ్రెస్ అధిష్టానని కోరారు.

# ఫసల్ బీమాపై పరేషాన్

### మొదటి పేజీ తరువాయి :

ప్రభుత్వం మాత్రం ఫసల్ బీమా యోజన పథక అమలుపై నేటికీ మార్గదర్శకాలు జారీ చేయలేదు. వానాకాలంలో ఈ పథకము అమలు జరుగుతందా అనేది రైతుల నుండి సందేహాలు వ్యక్తమవవుతున్నాయి. రైతులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వము 100శాతం ప్రీమియం చెల్లించాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఈ విషయంలో నేటికి నిర్ణయం తీసుకోకపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫసల్ బీమా అమలు చేస్తున్న ప్రభుత్వము ఈ పథకాన్ని కూడా అమలు చేయవచ్చని భావిస్తున్నారు. జాప్యం జరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ పథకం అమలు జరుగుతుంది. గత ప్రభుత్వము పట్టించుకోకపోవడంతో పథక అమలులో జాప్యం జరుగుతుందని ఇమర్శలు వస్తున్నాయి. గతంలో కేంద్రం 40 శాతం, రాష్ట్రం ప్రభుత్వం 40 శాతం, రైతులు 20 శాతం ప్రీమియం చెల్లించేవారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే వరి సాగు కార్యచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 7,26,482 ఎకరాలలో వరి సాగు లక్ష్యంగా నిర్ణఇంచారు. నల్లగొండ జిల్లాలో 9,82,192 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6,65,000 ఎకరాలలో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ వానాకాలంలో వరి సాగు లక్ష్యాన్ని అధికారులు నిర్ణయించి అందుకు అనుగుణంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా జరిగేలా చర్యలు కూడా తీసుకుంటున్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు పథక ప్రాముఖ్యతను రైతులకు గ్రామాల్లో తెలియజేసేలా చర్యలు తీసుకుంది. కంది, పెసర, వేరుశనగ, పత్తి తదితర పంటలను సాగు చేశారు. వరి సాగు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫసల్ బీమా యోజన పథకా అమలుపై మార్గదర్శకాలు జారీ చేసి రైతుల్లో నెలకొన్న ఆందోళనలను తొలగించాలంటున్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు కురిస్తే పంటలు దెబ్బతింటాయి. ఈ లోపే మార్గదర్శకాలను జారీ చేసి పథకాన్ని అమలు జరిగేలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు. పథక అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర జిల్లాస్థాయిలో సమావేశాలు కూడా నిర్వహించింది. సూచనలు సలహాలు ఇచ్చారు. ఫసల్ బీమా పథకాల అమలుపై ప్రభుత్వము విధివిధానాలు రూపొందించి స్పష్టత ఇస్తే అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతులు కూడా తొందరగా విధి విధానాలను ప్రభుత్వము జారీ చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వము ఆలస్యం చేయకుండా పథకానికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసి యుద్ధప్రాతిపదికపై అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయి

### : రఘురాం రెడ్డి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా స్పూర్తితో పోటీల్లో క్రీడాకరులు పాల్గొనాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# జెండా అవిష్కరణ జయప్రదం చేయాలి

### : ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త*



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అగస్టు 15న మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో 100 అడుగుల భారీ జాతీయ జెండాను అవిష్కరణ చేయనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం క్యాంపులోఏర్పాట్లను అయన పరిశీలించి మాట్లాడారు. జెండా అవిష్కరణ వేడుకల్లో భాగంగా పట్టణంలో చేపట్టిన తిరంగాయాత్రలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పౌరులు పాల్గొ నాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూవత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ మిట్టపల్లి వెంకటేష్, టూటౌన్ సిఐ నాగార్జున, ఎంఇఓ బాలాజీనాయక్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మున్సిపల్ శానిటరీఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, నాయకులు ఇంద్రకుమార్, ఎల్లారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా చేపట్టాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజా ఉద్యమంలా చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ నియోజ కవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 20వేలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మహాతేజ రైస్‌మిల్ అవరణలోనేను-నా మిర్యాలగూడ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించే వనమహోత్సవంలో 250 మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుల, మత, వర్గ వైష్యమ్యాలకతీతంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్నిసామాజిక బాధ్యతగా చేపట్టి కాలుష్య రహిత మిర్యాలగూడ నియోజకవర్గ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, యూవత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ మిట్టపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మూసీలా పారుతున్న మురుగునీరు

### -పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం శూన్యం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో 20 రోజులుగా డ్రైనేజీ పైపులు జామ్ అయిన కారణంగా మ్యాన్ హోల్స్ ఓపెన్ చేసి ఉండడం ద్వారా బయ టకు పొంగి, పొర్లుతూ రోడ్డుపై ప్రవహి స్తుండడంతో ఒకవైపు దుర్వాసన, మరొకవైపు తప్పక ప్రయాణం చేయవలసి రావడంతో కాలినడకన వెళ్లే స్కూల్ విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు పలు జబ్బులకు గురవుతున్న విషయాన్ని కాలనీ ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ని వివరణ కోరగా మా దృష్టికి వచ్చిన మాట వాస్తవమే మూడు, నాలుగు రోజులలో తగు పరిష్కారం చేస్తామని తెలిపారు.

## మహనీయుల త్యాగాలు స్మరించాలి

మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త

దేశంలోని ప్రతిపౌరుడు దేశభక్తి జాతీయభావం పెంపొందించుకొని స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయకులను అదర్శంగాతీసుకోవాలని అర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ అన్నారు. బిజెపి పిలుపు మేరకు మంగళవారం మిర్యాలగూడలో చేపట్టిన హర్‌ఘర్ తిరంగాయాత్రలో అయన పాల్గొని మాట్లాడారు. ఈదేశంలో ఉంటూ దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న అరాచకశక్తుల పట్ల అప్రమత్తంగాఉంటూ దేశ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శి తుమ్మలపల్లి హన్మంతరెడ్డి,చిలుకూరి శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత, ఎస్సీ



మోర్చా రాష్ట్రనాయకులు ఎడ్ల రమేష్, సీతారాంరెడ్డి, బంటు సైదులు, బిజెవైఎం చిల్లంచర్ల అభి, మేడి నవీన్‌కుమార్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీల సంక్షేమం కోసం పనిచేయాలి

### -మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సైదులు

మిర్యాలగూడ, అగస్టు 13 ప్రభాతవార్త



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విస్తృత రుణాలు అందించి ఎస్సీల సంక్షేమం కోసం కార్పొరేషన్ పనిచేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతలకొప్పుల సైదులు అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలనుమర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఎస్సీ కార్పొరేషన్ లోన్లు అందించి అదుకోవాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు గురుకులాల సీటు అందుబాటులోకి తెచ్చి నాణ్యమైన విద్య అందించాలన్నారు. అదే విధంగా వికలాంగుల కార్పొరేషన్ నుండి వికలాంగులకు సైకిల్‌మోటార్స్ చేయూత లోన్లు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. అయన వెంట మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌస్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నూకపంగ మోహన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవి, 2ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు దైద సురేష్‌లున్నారు.

## దోమలను నివారించేందుకు అధిక ప్రాధాన్యత

మేళ్లచెరువు ఆగష్టు 13 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో మంగళవారం దోమలను పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని వీధుల్లో, అన్ని ఇండ్లలో, ఇంటి పరిసరాలలో, పశువుల కొట్టాలలో ప్రత్యేక పారిశుద్ధ్యం, పరిశుభ్రత కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో దోమలను, ఈగలను పూర్తి స్థాయిలో నివారించి గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామని అన్నారు. వ్యక్తిగతపరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, పశువుల కొట్టాల పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమాలలోఅంగన్వాడి టీచర్ సునీత, ఆశ కార్యకర్త మీరాబి, నాగరాజు, శంభమ్మ, కోటేశ్వరి, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ పజ్రలు పాల్గొన్నారు.

## హేమ్లతండాలో ఉత్సాహంగా విద్యార్థుల ఆటల పోటీలు

మేళ్లచెరువు ఆగష్టు 13 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండాలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల ఆటల పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. కబడ్డీ, క్రికెట్, రన్నింగ్, కుంటుడు, త్రాడు, క్యారమ్, ఖో.ఖో, చెస్ ఆటలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు ఉపేందర్, జానీ, నాగార్జున, ఇందిర, రహీం, వసంతరావు, జానకి, యాదగిరి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని మంగళవారం ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు.

## మా వాట.. మాకే పుస్తకావిష్కరణ

వలిగొండ, ప్రభాతవార్త :



జూలార్ గౌరిశంకర్ రచించిన మా వాట మాకే పుస్తకాన్ని మంగళవారం స్థానిక గాంధీజీ విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ జనగణన జరిపి 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గౌరిశంకర్ రచించిన మా వాట మాకే పుస్తకంలో రచించిన విధంగా రాజకీయాలకతీతంగా ఏకంకావాలని, ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ఎస్‌యు వరకు కలిసి పనిచేసే విధంగా బహుజనులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, డేగల పాండు యాదవ్, ఆయిటి పాముల ప్రభాకర్, గంజి నారాయణ, కొండూరు భాస్కర్, ఎమ్మె లింగస్వామి, కాసుల వెంకటేశం, గంజి బాలనర్సింహ, కొండూరు సాయి, జెల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:



ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపడ్డ ఫీజులు విడుదల చేసి గురుకులాలను అభివృద్ధి పర్చాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రగతి కళాశాలలో విద్యార్థి సమస్యలు, గురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం రావలిసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గొలుసుల మధు, వైష్ణవి, మహేష్, విఘ్నేశ్వరి, సంధ్య, మారుతి, భాస్కర్, ఉమాదేవి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## బాటను కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు వినతి

తుర్కపల్లి ప్రభాతవార్త:

బాటను కబ్జా చచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తుర్కపల్లి మండల ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రైతులు బొడ్డెల్లి హరినాథ్, బొడ్డెల్లి ఆంజనేయులు, బొడ్డెల్లి మైపాల్‌లు మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ దేశనాయక్‌కు వినతిపత్రాన్ని అందజేవారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 204లో 2.14 గుంటల భూమి కలదని అన్నారు. గత 50 సంవత్సరాల నుండి తాత ముత్తాతల నుండి నడుస్తున్న బాటను కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోని బాటను యధావిధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. బాటను కబ్జా చచేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



# ఇచ్చిన మాట ప్రకారం సహాయం అందజేస్తున్నాను



పెన్‌పహాడ్,13ఆగష్టు,ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కొన్నె రవి, గార్లపాటిఆ పెద్ద చంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు గోపి కృష్ణ కుటుంబానికి 10వేల చొప్పున ఇరు కుటుంబాలకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి మృతి చెందినవారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ కుటుంబాలో మంచి చెడులు జరిగినా ఆ కుటుంబాలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట ప్రకారమే ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. తాను ఏదో ఆశించి ఈ సహాయాన్ని అందించడం లేదని, పేద కుటుంబాలను ఆదుకోవడం మా తాత తండ్రుల నుండి కొనసాగుతుందని, అందుకే తాను కూడా అదే బాటలో నడుస్తున్నానని తెలిపారు. తాను అందించే ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు కొంత మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు ఈ సందర్భంగా గోపికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గార్లపాటి సైదిరెడ్డి, మోదుగు అరవిందరెడ్డి, గార్లపాటి నర్సిరెడ్డి, నిమ్మల సైదులు, రాయిరాల వంశి, మామిడి రాములమ్మ, నల్లపు రవి, కొన్నె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి



నూతనకల్,13ఆగష్టు,ప్రభాతవార్త: అర్హులైన రైతు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని మాజి వైస్ ఎంపిపి జక్కి పరమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులతో సంబంధం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగా అర్హులైన రైతులందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, నీళ్లు, విద్యుత్ రంగాలపై ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిన పనులకు శంకుస్థాపనలతో పాటు అప్పటి అభివృద్ధి పథకాలే ఇప్పుడు అమలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అమలు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకటి లింగయ్య, శంకర్, ఉప్పుల వీర్ యాదవ్, యాదగిరి, మహేష్, సతీష్, ఉపేందర్, లింగన్న, మహేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి



పెన్‌పహాడ్,13ఆగష్టు,ప్రభాతవార్త: చట్టసభల్లో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని మండల బిసి సంఘం నాయకులు ,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చెర ుకు పల్ల నాగేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మ ండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో 60 శాతంవ ఉన్న బిసిలకు అటు చట్టసభల్లో ,మంత్రి పదవుల్లో ఏ మాత్రం ప్రాధాన్యత లేదని, 5నుండి 10 శాతం ఉన్న అగ్రకులాలకు చెందినవారు 50శాతం పైబడిన పదవులు దక్కించుకుంటున్నారని, రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగాలన్నారు. బిసిలు నేటికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. బిసిల కుల గణన చేపడతామని అప్పటి హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులో ప్రకటించారని, అది నేటికీ అమలు కాలేదని ఇప్పటికైనా బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పుటుతోపాటు అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా చట్టసభల్లో బిసిలకు 55శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల రిజర్వేషన్ పెంపు తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మహిళా బిల్లుల్లో బిసి మహిళలకు ప్రాధాన్యత కల్పించడంతోపాటు తెలంగాణ బిసి కులాలకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోతె,13ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మందా ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మంగళవారం పదవ తరగతి 2006 బ్యాచ్ విద్యార్థులు ఉపేందర్ కుటుంబానికి మేమున్నామంటూ స్నేహితులు 62 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. పిల్లల చదువుల కోసం ఉపయోగించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఉపేందర్ స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి



త్రిపురారం,13ఆగష్టు,ప్రభాతవార్త: మండలంలోని కామారెడ్డిగూడెం పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తాజా మాజి ఉప సర్పంచ్ పోలగాని రామచంద్రయ్య గౌడ్ మృత దేహాన్ని మంగళవారం శాసన మండలి సభ్యులు మంకెన చిన కోటిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నాయకులు కృష్ణయ్యగౌడ్, జానయ్య గౌడ్, మారే గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిదంగా నిడమనూరు మాజి మార్కెట్ కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి రామచంద్రయ్య మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పాక్స్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవరత్నారెడ్డి, సత్యం, తదితరులు ఉన్నారు.

# రైతు వేదికలో రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్

పెన్‌పహాడ్,13ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విసిలో వానాకాలం మొక్కజొన్న, అపరాల పంటలో యాజమాన్య పద్ధతులు, మెలకువల గురించి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి. భద్రువివరించారు. వివిద పంటలలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి వివరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణ సందీప్, కస్లర్ ఏఈవో డి. సంధ్య, రైతులు ఖమ్మంపాటి బక్కయ్య, బుర్రి పుష్ప, గుండు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెంగా ఎగురవేయాలి

## -మాజీ ఉపసర్పంచి బింగి శ్రీనివాస్



రాజాపేట ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేపీ నాయకులు చల్లూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివా సులు కోరారు. మంగళవారం ఆయన ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేసిన సందర్బంగా మాట్లాడారు. ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# బీజేవైఎం మండల మాజీ అధ్యక్షునికి మాతృవియోగం



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల బీజేవైఎం మాజీ అధ్యక్షులు చింతం వెంకన్న తల్లి చింతం యాదమ్మ అనారోగ్యంతో బారిన పడి మంగళవారం మృతి చెందింది. రాజాపేటలో సాంప్రదా యంగా అంత్యక్రియలు జరగగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజుతోపాటు మండల జిల్లా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్తులు, కులస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణమలు

మేళ్లచెరువు ఆగష్టు 13 ప్రభాతవార్త: స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో, వివిద రకాల పుష్పమా లలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ పతకాన్ని ప్రతి ఇంటిపై ఎగరవేయాలి

ఆలేరు (ప్రభాతవార్త):

మన దేశ ఔన్నత్యాన్ని విశిష్టతను చాటే మన జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగురవేయాలని ఆలేరు తహసిల్దార్ పల్నాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో 2022వ సంవత్సరంలో కేంద్ర హోం శాఖ ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసుకునే అవకాశం కల్పించిందని, అలా గడిచిన సంవత్సరం కూడా భారతీయ పౌరులందరూ తమ తమ ఇళ్లపై జెండా ఎగురవేశారని అన్నారు. ఆగస్టు 15 వరకు తమ తమ ఇళ్లపై జెండా ఎగురవేసి ఆగస్టు 16న దానిని తీసి భద్రపరచాలన్నారు. మన జాతీయ జెండా మనకు స్వాభిమాన సంకేతం అని, సార్వభౌమత్వానికి చిహ్నామని తెలిపారు. ఈ ర్యాలీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద విగ్రహం, పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా తిరిగి పాఠశాలకు వరకు నిర్వహించి హర్



ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల, రావుల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, పూల నాగయ్య, జె సైదులు, పరమేష్, పసుపులేటి నరేంద్ర స్వామి, ఆర్.సైదులు, మేఘరాజు, శ్రీధర్, హేమలత, సత్యనారాయణ, జ్ఞాన ప్రసూన, స్వర్ణలత, రోహిణి, రాధిక, సుజారాణి, సిఆర్పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు జాగ్రత్తలపై అవగాహన

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):

యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి కాటమయ్య గుడివద్ద కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ పైలెట్ ప్రాజెక్టులో భాగముగా గీత కార్మికులకు యాదగిరిపల్లిలో ట్రైనర్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథులుగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.సైదులు, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య, ఆలేరు ఎక్సైజ్ సీఐ, మోత్కూరు ఎక్సైజ్ సీఐ, భువనగిరి ఎక్సైజ్ సీఐ, డిటీఫ్ సీఐ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటగా ఎంపిక కాబడిన కల్లుగీత కార్మికులకు ఇవ్వనున్న కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులతో తాటి చెట్లను ఎక్కే పద్ధతిని, ప్రమాదాలు నివారించడానికి సేఫ్టీ మోకును ఎలా వాడాలో ట్రైనర్లు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పి.యాదగిరి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, ఆలేరు మోత్కూర్ భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దీపిక, రవి చంద్ర రెడ్డి,



నరేందర్, స్థానిక సొసైటీ అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్, గుట్ట పట్టణ నాయకులు మచ్చ నరసింహ గౌడ్, సంఘం నాయకులు పరకాల అంజయ్య, బత్తిని బిక్షం, నరసింహ, వెంకటేష్, తోటరాజు, జిల్లాలోని వివిధ మండలాల గీత కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు జాతీయ వార్త దిన పత్రిక ముందుకు సాగడం హర్షనీయం

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూర్ తెలుగు జాతీయ వార్త దినపత్రిక ముందుకు సాగడం హర్షనీయమని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథ రాజు, రామలింగేశ్వర స్వామి దేవాలయయ ధర్మకర్త మరుమాముల సదాశివుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వారు 27 సంవత్సరాలు పూర్తి చేసుకుని 28వ ఏళ్లోకి వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న వార్త వార్షికోత్సవ ప్రత్యేక సంచికను అయ్యప్ప సేవా సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చ శ్రీశైలం నాగేశ్వరరావు, వెంకట్ మల్లేష్ యాదవ్, ఎగ్గిడి కృష్ణ, దయ్యాల పాండు, జీవిలికపల్లి రాములు, వంగాల స్వామి, శ్రీనివాస్ చారి, విక్రమ్, సురుపంగా శ్రీనివాస్, మల్లేష్, వంగాల చంద్రమౌళి, వంగపల్లి మహేందర్, వంగాల మల్లేష్, ఎల్లయ్య,



జీవిలికపల్లి వెంకటేష్, శ్రీశైలం, అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో ప్రతిష్టాత్మకంగా మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వాలు మోడల్ స్కూల్‌పై ఎలాంటి దృష్టి సారించకుండా నిర్లక్ష్యం చేశారు. తిరిగి మోడల్ స్కూల్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడడంతో మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ట్రెజరి ద్వారా 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలి, ప్రమోషన్లతో కూడిన బదిలీలు చేపట్టాలి, పీఆర్సీ నష్టపోయిన టీజీటీ సెకండ్ ఫేస్, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఇంటర్మీడియట్ బోధిస్తున్న పీజీటీలను జేఎల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ఇన్ సర్వీస్ టీచర్ల పాత సర్వీస్ పరిగణలోకి తీసుకోవాలని, టీజీఎస్ఐ ప్రారంభించాలని, హెల్త్ కార్డులు మెడికల్ రియాంబర్స్‌మెంట్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీ.రాము, ఉపాధ్యాయులు రమేష్, కనకదుర్గ పూర్ణిమ, పృద్వీరాజ్, ఎస్.వెంకటేశం, ప్రవీణ్, అనసూయ, జంతిలాల్, రవిందర్ రెడ్డి, మంజుల, సుస్మిత, మహేందర్, నవీన్, నగేష్, ధనలక్ష్మి, ఐలయ్య, లింగస్వామి, శారధ, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

## పంచాయతీ కార్యదర్శి మండల అధ్యక్షుడుగా చింతకింది కృష్ణ

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం హైదరాబాద్ ఎన్నికలు మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారిగా ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన ఆలేరు మండల నూతన పంచాయతీరాజ్ కార్యదర్శిగా అధ్యక్షులుగా చింతకింది రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మంటిపల్లి నరేష్, ఉప అధ్యక్షులుగా ఎం.ఇందిరా, కోశాధికారిగా సర్వేర్ నాయక్, సహాయక కార్యదర్శిగా కూరెళ్లి చారి, జిల్లా మెంబర్‌లుగా గణగాని శశికాంత్ గౌడ్, రాహుల్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. అనంతరం ఎంపీడీవో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై పోరాడుతానని తెలిపారు.

## మాదిగల విజయోత్సవ ర్యాలీకి తరలి వెళ్లిన నాయకులు

భువనగిరి రూరల్(ప్రభాతవార్త):



మాదిగల విజయోత్సవ ర్యాలీకి మంగళవారం జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో హస్తినాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చి మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ సాధించుకొని విజయంతో ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు వస్తున్న మాదిగ జాతి మహాత్ముడు మంద కృష్ణ మాదిగకి స్వాగతం పలికి, విజయోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. బయలు దేరిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బందారు శివ శంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల జహంగీర్, నరికడప మధు మాదిగ, మటూరి ఆంజనేయులు, నరికడప నర్సింగ్ రావు, పల్లెర్ల బలస్వామి, బొడ్డు కృష్ణ మాదిగ, గూడెంకి లక్ష్మినర్సయ్య, ఎర్ర మహేష్, గుండె వంశీలు పాల్గొన్నారు.

## గర్ల్స్ హాస్టల్‌లను సందర్శించిన ఇన్చార్జ్ డీఈఓ

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, కేజీబీవీ గర్ల్స్ హాస్టల్‌లను బుధవారం ఇంచార్జ్ డీఈఓ ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గర్ల్స్ హాస్టల్‌లో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ అనిత, మోడల్ స్కూల్ కేర్ టేకర్ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంగళగిరి శ్రీకాంతాచార్యులు దంపతులు, రాఘవులు, అశోక్‌కుమార్, మరియు సంతోష్‌కుమార్ దంపతులు, పల్స మురళిగౌడ్ దంపతులు, పులిపాటి వెంకటేశ్వర్లు దంపతులు, శ్రీకోగంటి రంగరామానుజన్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ప్రదీప్‌శర్మ, బండ్ల నాగరాజు,



బండ్ల గురుస్వామి, మాధవి, ఊర్మిళ, అన్నపూర్ణ, బండ్ల భాగ్యమ్మ, కోల రమణ, రమాదేవి, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అమానుషం

## సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల ఆగష్టు 13 ప్రభాతవార్త*

బంగ్లాదేశ్‌లో హిందువులపైన, ఇతర మైనార్టీ వర్గాలపైన జరుగుతున్న దాడులు అమానుషమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కా.సం.సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం అంతర్జాతీయంగా ఈ అంశాన్ని లేవనెత్తాలని, ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో పరిస్థితి మెరుగుపడాలని సిపిఐ ఆశిస్తున్నదని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీ మతస్థులైన హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు, అహ్మదీయులపై దాడులు నిలిపివేయాలని, ముఖ్యంగా హిందువులనే లక్ష్యంగా చేస్తున్న దాడులు ఆపి వారికి భద్రత కల్పించాలని కోరారు. బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా నిర్వీర్యమై గత కొద్ది రోజులుగా



హిందు దేవాలయాలను, మతపరమైన స్థలాలు, వ్యాపార సంస్థలు, మైనార్టీల ఇండ్లపై దాడులు జరిగి దెబ్బతిన్నాయని, మానవ హక్కులు హరించి వేస్తున్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి గమనించి తగు చర్యలు చేపట్టాలని, మైనార్టీ మతస్థులపై దాడి చేయడానికి ఎవరికీ హక్కు లేదని మైనార్టీ మతస్థులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

# ఆరోగ్య మహిళకు విశేష స్పందన

*నేరేడుచర్ల ఆగష్టు 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళకు విశేష స్పందన లభిస్తుంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంపరిధిలోని మహిళలుపెద్ద ఎత్తున హాస్పటల్‌కు వచ్చి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పున్న నాగిని మాట్లాడుతూ నేడు ఆరోగ్య మహిళల్లో భాగంగా 80 మంది మహిళలు అనారోగ్య సమస్యలపై హాస్పటలకు వచ్చారని, వీరికి 200కిపైగా వివిధ పరీక్షలు నిర్వహించామన్నారు. అవసరమైన 47 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం సూర్యాపేటలోని నమూనాల హబ్‌కు పంపించినట్లు తెలిపారు.



అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆమె వెంట డాక్టర్ సౌమ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# మేళ్లచెరువులో ఉత్సాహభరితంగా ఆటల పోటీలు

*మేళ్లచెరువు ఆగష్టు 13 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల ఆటలపోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. నేడు వాలీబాల్, కబడ్డీ, క్రీకెట్, రన్నింగ్ ఆటల పోటీలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ప్రధానోపాధ్యాయులు కాకుమాను వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పత్తిపాటి నారపురెడ్డి, సత్యనారాయణప్రసాద్, శ్రీవన్నారాయణ, మోహన్‌లాల్, రషీద్, నర్సింహారావు, శాంతి, సునితాకుమారి, రమాదేవి, శైలజ, ఉపేందర్, బొగ్గవరపు శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కందిబండలో ఉత్సాహంగా విద్యార్థుల ఆటలపోటీలు

*మేళ్లచెరువు ఆగష్టు 13 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల ఆటల పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. నేడు వాలీబాల్, కబడ్డీ, క్యారమ్, చెస్ ఆటలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్, ప్రధానోపాధ్యాయులు గంపల అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రోషిరెడ్డి, కృష్ణకుమారి, మోహనరెడ్డి, బాలరాజు, రాముడు, ఉపేంద్రయ్య, జాఫర్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# దిర్శించర్ల చెరువుకు హద్దులు గుర్తింపు

*నేరేడుచర్ల ఆగష్టు 13 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఊర చెరువుకు మంగళవారం రెవిన్యూ, నీటిపారుదల సిబ్బంది హద్దులు గుర్తించి రాళ్లు పాతారు. ఈ చెరువు విస్తీర్ణం 111.26 ఎకరాలు కాగా సమీపంలోని రైతులు ఆక్రమించి సాగు చేస్తుండగా పలువురు స్థానిక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పలుమార్లు పలు దినపత్రికల్లో కూడా చెరువు ఆక్రమణలపై వార్తలు ప్రచురితంగా కాగా నేడు మండల సర్వే గాయత్రి, నీటిపారుదల శాఖ ఏఈ సతీష్ ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే చేసి హద్దులు గుర్తించి హద్దు రాళ్లను పాతారు.

# పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన రాపోలు



*నేరేడుచర్ల ఆగష్టు 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన రెడపంగు దానియేల్‌ను మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నతానియేల్, సుధాకర్, రాంబాబు, శ్యామ్, సురేష్, సతీష్‌రెడ్డి, కలీషమ్మ, పీటర్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ

*నేరేడుచర్ల ఆగష్టు 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిల్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు జిలకర రామస్వామిలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరుపేద ప్రజలకు సేవ చేస్తూ సేవే మార్గంగా పేద విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేస్తున్నట్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను విని నోటుబుక్స్‌లో రాసుకొని దారాళంగా చదవడం, రాయడం నేర్చుకోవాలని, ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీను, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**ఎస్ఐ శ్రీనునాయక్**

*తిరుమలగిరి సాగర్, ఆగస్టు 13, (ప్రభాతవార్త):*

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్ఐ శ్రీనునాయక్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదవ ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మత్తుకు బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత, విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి



సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. మాధక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్‌శాఖ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిహెచ్. శ్రీను, అంజినాయక్, స్కూల్ టీచర్స్ తదితరులు ఉన్నారు.

## పోస్టుమార్ట కేంద్రం కోసం బీఆర్ఎస్ఎస్ సంతకాల సేకరణ

*మోత్కూరు ప్రభాతవార్త:*



మోత్కూరులో 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం కేంద్రానికై బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బీఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంతకాల సేకరణను చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇక్కడ 30 పడకల ఆసుపత్రి లేకపోవడం వల్ల ఏదైనా ప్రజలకు అనారోగ్యంతో పాటు వివిధ వ్యాధులతో సమస్యలు ఏర్పడినప్పుడు ఇక్కడ సరైన వైద్యం జిల్లా కేంద్రమైన భువనగిరి, తోపాటు హైదరాబాద్, సూర్యాపేట, నల్లగొండ, జనగామ వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోత్కూరు నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు 6 ఏళ్ల క్రితం గ్రామపంచాయతీ మున్సిపాలిటీ మారినప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగానే ఉందన్నారు. గతంలో తాలుక కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండలం మరో నాలుగు(అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), నార్కట్‌పల్లి) మండలాలకు అనుసంధానంగా ఉందన్నారు. ఇక్కడ 30 పడకల ఏర్పాటు చేసినట్లయితే దాదాపుగా 80 గ్రామాల మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి వీలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇక్కడ పోస్ట్ మార్టం సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏదైనా అకాల మరణం పొందితే రామన్నపేటకు వెళ్ళవలసి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం కేంద్రానికై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు గంజి రాములు, గంజి సత్తయ్య, నరేష్, వెంకటేష్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం అడ్డగూడూరు వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత శుభ్రత పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు స్క్రీనింగ్ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంపీహెచ్ఎస్ సరోజన, ఎంపీహెచ్ఏ మారియా, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ప్రిన్సిపాల్ రమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## 13వ వార్డులో లోపించిన పరిశుభ్రం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

కందుకూరి శంకర్ ఇంటి ఎదురుగా మద్దెల ప్రభుదాస్ ఇంటి వెనకాల నివాస గృహాల మధ్య పారిశుద్ధ్యం లోపించిందని, ఈ ప్రాంతానికి విష కీటకాలు వస్తున్నాయని, ఇక్కడ పరిశుభ్రం చేయండి అని మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ మద్యలో ప్రభుదాస్, వార్డులో ప్రజలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్లాట్ యజమాని నిర్వాహణ పట్టించుకోకుండా వదిలేయడంలో ప్రహరి గోడపైకి పిచ్చి మొక్కలు పెరిగిపోయి విష సర్పాలు,



విష కీటకాలు ఇండ్లలోనికి వస్తున్నాయని, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది వెంటనే ఈ వార్డులో పరిశుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో నీరు నిలిచి మురుగు కూపాలుగా మారి దుర్వాసనతో చుట్టుపక్కల నివాసం ఉండేవారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వార్డు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రత్యేక అధికారులు వార్డుల్లో పర్యటించి, వార్డుల్లోని ప్రజలు దోమల కాటుకు గురై సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేలు కృషితో ఇటీవల మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి పరిసర ప్రాంత విద్యార్థులు ఎక్కడో దూర ప్రాంతాలు వెళ్లకుండా 30 ఏళ్ల కల నెరవేరినందుకు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రయాసాలు పడకుండా



తిరుమలగిరిలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు..

## ఫాతిమా పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మని

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

గురువారం ఫాతిమా పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెర్మని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోనే అద్భుతంగా పాఠశాలను చదువులో, సాంస్కృతిక రంగాలోల తిర్చిదిద్దుతున్నారని కొనియాడారు. పాఠశాల చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ.. విద్యార్థులలో లీడర్షిప్ లక్షణాలను చిన్నతనం నుండే అలవర్చుకోవాలని కొనియాడారు. పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌గా, కాబినేట్ మెంబర్‌ను ప్రమాణ శ్రీకారం చేయించి వారికి బ్యాడ్జీలు, జెండాలు అందించారు. మండలంలో పిల్లలు అద్భుతంగా దూణంగా ఉండాలని పాఠశాల చైర్మన్ బాలరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాము, ఉపాధ్యాయులు, పాఠశాల ఏవో ఆంథోని, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

*పెద్దపూర, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని హాలియా ఏడిఏ శాంతి నిర్మల అన్నారు. మంగళవారం పెద్దవూర రైతు వేదిక నందు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం పెద్దవూర రైతులందరికి గంజాయి నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎరువుల షాపులు కూడా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎరువుల దుకాణంలో పలు రికార్డులను పరిశీలించారు. వీరి వెంట వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవాలకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీకి తిరుమలగిరి మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరు సోమయ్య మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధకుడు మూడు దశాబ్దాల అలుపెరుగని సామాజిక ఉద్యమకారుడు, వర్గీకరణ సాధించుకుని ఢిల్లీ నుండి హైదరాబాద్ గడ్డమీద అడుగు పెడుతున్న మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి తిరుమలగిరి మండల కేంద్రంలోని భారీ ఎత్తున వెళ్తున్నమని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూలమాలలు వేసి నివాళులర్పించి హైదరాబాద్‌లోని విజయోత్సవ ర్యాలీకి వెళుతున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతరాజు సురేష్ మాదిగ, కందుకూరి శ్రీనివాస్, గోపాలస్ దాస్ రమేష్, కందుకూరి చంద్రం, కందుకూరి మహేష్, కందుకూరి సోమేశ్, మహేష్, జెరిపోతుల కొండయ్య, రవి, సోమల్లు, నాగార్జున్, జగన్, యాదగిరి, కందుకూరి యాదగిరి కపిల్, శ్రీను, వినయ్, సాయి, సైదులు, సతీష్, ఎల్లమ్మ, సుమలత, భాగ్యమ్మ, కవిత, రేణుక, రజిత, ఈశ్వరమ్మ, సోమలక్ష్మి, నర్మద, యాదమ్మ, భారతమ్మ, యశోధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి సోమన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం మంగళవారం డీసీసీ కార్యదర్శి నిమ్మనగోటి జోజి అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం వెంకన్న, సుల్తాన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జిలు

### -సమస్యలు పరిష్కరించుకోవాలని హుకుం జారీ

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

తెలంగాణలో వివిధ గురుకుల పాఠశాలల వసతి గృహాల భవన లోపాలు, వసతుల లేమిపై వార్త పత్రికలో వచ్చిన అంశంపై తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ స్పందించి తగు ఆదేశాలు జారీ చేసిన ప్రకారం మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు వారి సూచనల మేరకు భువనగిరిలోని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలోని పాత బవనములు వర్షాకాలములో విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, భోజనంలో పూర్తి నాణ్యత లోపించి, పరిశుభ్రత కూడా లోపభూయిష్టంగా ఉందని, చెట్ల పొదలు వాటి వలన పాములు వచ్చే అవకాశలు ఉన్నావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పాత భవన మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టా లని, వసతుల మెరుగుకై సత్వర చర్యలు తీసుకోవాలని, ఇదేవిధంగా జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ, సంక్షేమ శాఖ, జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని, బాల, బాలికలకు న్యాయ సేవలు అంది ంచటానికి, బాలల చట్టపరమైన హక్కుల సాధికారతకు జాతీయ న్యాయ సేవ సంస్థ పథకం రూపొందించబడిందని ఈ పథకములో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆయా పాఠశాలలను సందర్శించి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



# డగ్స్ సైబర్ క్రైమ్‌పై అవగాహన

### కల్పించిన ఏసీపీ రమేష్ కుమార్

### -విద్యాభ్యాసంలో రఘునాథపురంతో సంబంధాలు ఉన్నాయన్న బీర్ల ఫౌండేషన్ కో ఫౌండర్ శంకర్

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జడ్‌పీహెచ్ పాఠశాలలో మంగళవారం వివేకానంద యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన డ్రగ్స్ అండ్ సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. డ్రక్స్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ గంజాయి మత్తు పదార్థాలు దూరంగా ఉంటు చదువుపై దృష్టి సారించి ఒక మంచి పొజిషన్‌లో ఉంటే సమాజంలో మంచి గుర్తింపు కలుగుతుందన్నారు. సైబర్ క్రైమ్‌పై ఫోన్ ఓటీపీ కానీ ఆఫర్స్ వచ్చాయని, మీ ఫోన్‌కి లింక్ వచ్చింది ఓపెన్ చేయాలని అడుగుతే చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా డబ్బులు కాజేస్తే వెంటనే 1930కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ కోఫౌండర్ బీర్ల శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని, ఉన్నత స్థాయి చేరుకోవాలని, అదేవిధంగా క్రీడల పట్ల ఎంతో శ్రద్ధగా ఉండాలని, యాంటీ సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్త వహించాలని పిల్లలకు దిశా నిర్దేశం ఇచ్చారు. తాను చదువుకునే రోజుల్లో రఘునాథపురం గ్రామంలో ట్యూషన్ కోసం సైకిల్‌పై వచ్చి సంధిల జనార్ధన్, గుత్తికొండ అమరలింగం గురువుల వద్దకు వచ్చినట్లు గుర్తుచేస్తూ రఘునాథపురం గ్రామానికి అన్ని విధాలుగా సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని సీసీ కెమెరాలు పనిచేయకుండా నిరుపయోగంగా ఉన్నవాటిని వైర్ లెస్ విధానంతో పునప్రారంభం చేయుటకు తను సహకరిస్తునని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఆగస్టు 15 సందర్భంగా క్రీడల బహుమతులు తనవంతుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటన్నింటితో పాటు ప్రతి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ ర్యాంకు పొందిన విద్యార్థులకు, పేద విద్యార్థులకు మల్లికార్జున ఇన్ ఫ్రా డెవలపర్స్ నుండి ఎండి బీర్ల శంకర్, డైరెక్టర్లు గజ్వేల్ ప్రవీణ్ కుమార్, చింతపండు శ్రీనివాస్, నాగు శ్రీధర్ రావులు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు బీర్ల శంకర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కొత్తగా వచ్చిన పీఈటీని ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ కొండలరావు, యాదగిరిగుట్ట టౌన్ సిఐ రమేష్, రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, పోలీస్ సిబ్బంది, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్లయదేశ్, గ్రామ మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక, పెంటయ్య గౌడ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం చింతపండు శ్రీనివాస్, సిహెచ్ శ్రీధర్, మధుకర్, కిరణ్, చల్లూరు చిన్న పోచయ్య, పల్లె సంతోష్, కలకుట్ల సంపత్, బత్తెము అశోక్, దొంకేన భాస్కర్, బల్ల మహేష్, గోలి కిరణ్, కటకం ప్రశాంత్, బింగిశివ, గుర్రం సాగర్, బింగిరాజు, బల్ల హరీష్, గ్రామంలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాల్గొన్న పోలీసు అధికారులకు విద్యార్థులు ప్రత్యేక రీతిలో ఆహ్వానం పలికారు. చప్పట్లతో స్వాగతం తెలిపారు. ఏసీపీ, సీఐ, ఎస్ఐలకు బల్ల యాదేశ్, బుడిగే పెంటయ్య గౌడ్‌లు చేనేత శాలువాలతో సత్కరించి, విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

*గుండాల (ప్రభాతవార్త):*

మండలంలో హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయజెండా ఎగరవేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు జనమే జయ భూ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు రావుల మల్లేష్ మాట్లాడుతూ.. జాతీయ జెండా ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో చట్టాలు తెచ్చారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జక్కుల రామచందర్ యాదవ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి విజయ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివేకర్ రెడ్డి, సింగారం రాజు మాధవరెడ్డి, శ్రీకాంత్, ఆవుల సాయి తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు తరలిన రాజాపేట నాయకులు

*రాజాపేట (ప్రభాతవార్త):*

ఎస్సి వర్గీకరణ సాధించుకొని ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు వస్తున్న మంద కృష్ణ మాదిగకి స్వాగతం పలకడానికి మంగళవారం రాజాపేట ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, రాజాపేట మండల నాయకులు రామ్ గొల్ల శ్రీనివాస్, పెద్దల ప్రభాకర్, కోయ మధు, కోయా కనకయ్య తదితరులు ఉన్నారు. మండల అధ్యక్షులు రంగల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజాపేట మండలం నుండి హైదరాబాద్‌కు బయలుదేరారు.

## మందకృష్ణ మాదిగ స్వాగత ర్యాలీలో ఇంజ మహేష్ మాదిగ

*రాజాపేట (ప్రభాతవార్త):*



ఎస్సీ వర్గీకరణ సాధించుకొని, ఢిల్లీ నుండి హైదరాబాద్ గడ్డమీద అడుగు పెట్టిన, దండోరా దళపతి, మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగ ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఎంఎస్ యాదాద్రి భ/వనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు పి.సమ్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంధమాల సురేష్ మాదిగ, ఎంఎస్ఎం నాయకులు, కోయ బాలరాజ్, సగ్గు లక్ష్మణ్ మాదిగ, పి.కార్తీక్ మాదిగ, సిరిపంగ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పుల్లూరి ఫౌండేషన్ భోజన వసతి ఏర్పాటు

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండల కేంద్రంలోని బీజేవైఎం మండల పార్టీ మాజీ అధ్యక్షులు చింతల వెంకన్న తల్లి యాదమ్మ మృతి చెందగా మంగళవారం అంత్యక్రియల అనంతరం కుటుంబ సభ్యులకు బంధువులకు పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హర్‌ఘర్ తిరంగా అభియాన్ వేడుకలు

*మోత్కూరు (ప్రభాతవార్త):*



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా మంగళవారం మోత్కూరు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల విగ్రహాలు మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహనీయుల విగ్రహాలను శుభ్రపరచి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 77 సంవత్సరాల స్వతంత్ర వేడుకల్ని ఘనంగా జరుపుకోవడానికి భారత ప్రభుత్వం ఆజాదిక అమృత మహోత్సవం పేరుతో క్యాంపియన్ చేపట్టిందని, దీనిలో భాగంగా పౌరుల్లో దేశభక్తి పెంపొందించేలా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీంట్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, రూరల్ అధ్యక్షులు దీటి సందీప్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, మామిడాల యాకేష్, జెనకల దశరథ, ఎద్ద రామ్, నల్లమసిరెడ్డి, అన్నెపు సత్యనారాయణ, నిలిగొండ మచ్చగిరి, నరసింహ, పురుగుల కృష్ణ, టంగుటూరి వెంకన్న, తీగల శ్రీధర్ గౌడ్, వనం అంజి తదితరులు పాల్గొన్నారు.

## రాజమాతా ఫౌండేషన్ వారిచే విద్యార్థులకు బ్యాగు, నోట్స్, స్టేషనరీ బహుకరణ

*మోత్కూరు (ప్రభాతవార్త):*




మంగళవారం రాజమాతా ఫౌండేషన్ బాధ్యులు ఏ.ఉదయ్ కుమార్, ఏ.మనోజ్ కుమార్‌లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, యూత్ ఫర్ సేవా సహకారంతో బ్యాగు, నోట్ బుక్స్, గణిత పరికరముల పెట్టె పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మాట్లాడుతూ.. రాజమాతా ఫౌండేషన్ వారు మా పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యాసంవత్సరం ప్రారంభం నుండి నోంట్ బుక్స్, సైకిళ్ళు మొదలైనవి అందిస్తూ వస్తున్నారు. వారి సేవాదృక్పథముకు అభినందనలు తెలియజేశారు. విద్యా వ్యాప్తికి మీ కృషి ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.లింగమల్లు, జీ.వెంకటేశ్వర్లు, బి.మల్లయ్య, వి.యాదయ్య, డీ.వెంకన్న, సిహెచ్.యాదయ్య, కే.రంగారెడ్డి, కే.కవిత, కే.కృష్ణవేణి, వీ.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక కోటి 41 లక్షల 25 వేల విలువ గల గంజాయి దగ్ధం

**మొదటి పేజీ తరువాయి :**

మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపడంతో పాటు అక్రమ గంజాయి నివారణపై నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో 43 కేసులలో 565 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుషంగా జనవాసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్‌పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా ఎస్పి డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారిపై ప్రత్యేక నిఘా పెడుతూ అత్యధికంగా విజయపురి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులలో 323 కేజీలు, కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 98 కేజీలు సీజ్ చేయగా మొత్తం 43 కేసులలో 565 కిలోల గంజాయిని సీజ్ చేసి నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి యువత తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల



యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కి సమాచారం తెలపాలని కోరారు.



# మోడల్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి :**

విద్య, వైద్య ఆరోగ్య సంక్షేమంలో భాగంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన మోడల్ ఆసుపత్రులలో ఈ నెల 15 నుండి ప్రసవాలతో పాటు చిన్న పిల్లల వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధి కారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యా లయం నుండి మోడల్ ఆసుపత్రులలో సౌక ర్యాలు, జ్వర సర్వేపై జిల్లాలోని వైద్యాధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి వారం రోజుల పాటు అన్ని మున్సి పాలిటీలు,



గ్రామాలలో జ్వర సర్వే నిర్వ హించాలని గ్రామీణ ప్రాంతంలో ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు సంబంధిత గ్రామపంచాయతీ కార్య దర్శి ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించాలని సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లి వివరాలన్నిటిని సేకరించాలని ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే తక్షణమే వారికి చికిత్స అందించడమే కాకుండా వారికి నయం అయ్యే వరకు ప్రతిరోజు వివరాలు తెలుసుకుని సమర్పించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ప్రాంతాలలో సైతం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వార్డు అధికారుల ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15 నుండి ఎంపిక చేసిన దేవరకొండ, మిర్యాలగూడ,



నాగార్జునసాగర్, ప్రభుత్వాసుపత్రులతో పాటు నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు గాను జిల్లాలో పైలెట్ పద్ధతిన మోడల్ ఆసుపత్రులుగా ఎంపిక చేయడం జరిగిందని ఈ ఆసుపత్రులలో ఈ నెల 15 నుండి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించే ఏర్పాటు చేయాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 24 గంటలు గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు వైద్య చికిత్సలు అందించడంపై ఎక్కువ దృష్టి కేంద్రికరించాలని ఈడిడిలో నమోదైన వివరాల ప్రకారం ప్రసవాలు నిర్వహించాలని అదేవిధంగా చిన్న పిల్లలకు సంబంధించిన చికిత్సలు సైతం ఏలాంటి పొరపాట్లు లేకుండా అందించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలని ప్రతి గ్రామంలో ప్రతి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాతీయ పతాక నిబంధనలను పాటించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పోట్లు శ్రీనివాస్, డిసిహెచ్‌ఎస్ మాతృ నాయక్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయండి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ గర్ తిరంగా ఇంటి ఇంటికి జాతీయ జెండా తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి మనలో ఉన్న జాతీయ భావాలను తెలియజేయాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ రచ్చ శ్రీనివాస్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రొఫైల్ పిక్చర్‌గా త్రివర్ణ పతాకం పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరు గుడ్ మార్నింగ్ బదులుగా జై హింద్ అని పలకరించుకోవాలని కోరారు.



# మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్

*కేతేపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతువేదిక నందు మాదక ద్రవ్యాలైన గంజాయి మొదలగు వాటి నిర్మూలనపై వ్యవసాయ మరియు పోలీస్ శాఖల సమన్వయంతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహ శీల్దార్ మధుసూదన్‌రెడ్డి పాల్గొని మాదవ ద్రవ్యాలైన గంజాయి మొదలగు వాటిని గ్రామాలలో ఎలాంటి పరిస్థితిలలో రాకుండా చూడాలని మరియు వాటివలన కలిగే నష్టాలను వివరించటం జరిగింది. తరువాత స్థానిక ఎస్‌హెచ్‌ఓ శివతేజ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల సమగ్ర నిర్మూలన కొరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అదే క్రమంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అవగాహనకార్యక్రమాలు చేస్తున్నామని తెలి పారు. ముఖ్యంగా రైతుసోదరులు ఎలాంటి సందర్భంలో కూడా గంజాయి సాగు చేయవద్దని తెలిపారు. ఒకవేళ గంజాయి సాగుచేస్తున్నట్లు రైతుల దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో యంపిడివో శ్రీనివాస్, ఎమ్మార్వో మదు సూదన్‌రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ శివతేజ, ఎంపివో నాగలక్ష్మి, ఎంఏఓ పురుషోత్తం, ఏఈఓ బాలరాజ్, వీరేష్, ఉమేష్, వివిధ గ్రామాల రైతుల సోదరులు పాల్గొన్నారు.

# నల్గొండలో నేడు జాబ్ మేళా

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు నేడు ఉదయం 10.30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యలయం, ఐటిఐ క్యాంపస్, మిర్యాలగూడ రోడ్ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ తెలిపారు. ఎంపిక కాబడిన వారికి రూ.10,000 నుండి 25000 వరకు జీతం ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి, ఏఎన్‌ఎం, జిఎన్‌ఎం చదివి 18 నుండి 35 సంవత్సరాల వయసు గల స్త్రీ, పురుషులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో సంబధిత సర్టిఫికెట్లు తీసుకోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఐటిఐ క్యాంపస్, మిర్యాలగూడ రోడ్ నల్గొండకు హాజరుకావాలని కోరారు.

# వరద కాలువను పునరుద్ధరించాలి

*నాగారం 13 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఊర కుంటకు వెళ్లే ప్రధాన వరద కాలువను ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాడోజు శ్రీకాంత్‌రాజ్ ఆక్రమించుకోని అక్రమంగా పూడ్చి వేశాడని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద కాలువను ఆక్రమించుకోని పూడ్చి వేయడంతో దాదాపు పది ఎకరాల దళితుల వరి పొలాలు, బోరు బావుల స్టార్టర్లు నీట మునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రధాన వరద కాలువ గత మూడు నాలుగు తరాల నుండి ఉన్నదని ఇటీవలే ఆక్రమణకు గురైందని అన్నారు. ఈ విషయంపై గత పదిహేను రోజుల క్రితం స్థానిక తహసీల్దార్ ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు స్పందించి వరద కాలువను పునరుద్దరించకపోతే రైతులు అందరం కలిసి భారీ ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈదుల అంబేద్కర్, ఈదుల వెంకటేశ్వర్లు, ఈదుల మణెమ్మ, ఈదుల వీరయ్య, బుషిపాక చిన్న సోమయ్య, వడ్డే యాదగిరి, ఈదుల శ్రీనివాస్, వడ్డె వెంకన్న, ఈదుల అన్నపూర్ణ, ఈదుల రమ్య, ఈదుల కవిత, ఈదుల యాకమ్మ పాల్గొన్నారు.

